


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

మంగళవారం,
మే 28, 2024

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్‌యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


# రాచరికపు ఆనవాళ్లు లేకుండా రాష్ట్ర చిహ్నం

**చిత్రకారుడు రుద్ర రాజేశంకు సీఎం సూచన.. రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించాలని స్పష్టీకరణ.. జూన్ 2న ఆవిష్కరణకు అవకాశాలు అంతంత మాత్రమే**

**కార్పొరేట్ తరహాలో నిర్మాణం.. అధునాతనమైన భవనాలు**

**పరిసరాలు ఆహ్లాదంగా ఉండేలా తీర్చిదిద్దాలి.. మోడల్‌గా ఉండాలని సీఎం రేవంత్ నిర్ణయం**



రిజిస్ట్రేషన్లకు వచ్చే వాళ్లు కూర్చోడానికి కుర్చీలు లేకుండా.. చెట్ల కింద, నీడ దొరికిన చోట నిరీక్షించే పరిస్థితి ఇకపై ఉండకూడదని సీఎం రేవంత్ రెడ్డి అధికారులతో అన్నారు. రాష్ట్రంలోని అన్ని సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులను మోడల్ రిజిస్ట్రేషన్ ఆఫీసులుగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. సోమవారం అధికారులతో జరిగిన సమీక్షలో ఈ విషయాన్ని వెల్లడించారు. రాష్ట్రంలో మొత్తం 144 సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులున్నాయి. వీటిలో 38 ఆఫీసులు మాత్రమే సొంత భవనాల్లో ఉన్నాయి. ఆదిలాబాద్ లో బోథ్, మేడ్చల్ జిల్లా షామీర్? పేట సబ్? రిజిస్ట్రార్ ఆఫీసులు ఎన్నికల కోడ్ తర్వాత ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయి.

**అద్దె భవనాల్లో 104 ఆఫీసులు..**

ఇక.. మిగతా 104 ఆఫీసులు అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి. 52చోట్ల ఆఫీసులకు అవసర మయ్యే భవనాల నిర్మాణానికి ప్రభుత్వ భూమి కూడా కేటాయించారు. భూములు రెడీగా ఉన్న చోట వీలైన ంత త్వరగా మోడల్ రిజిస్ట్రేషన్ ఆఫీసులను నిర్మిం చాలని సీఎం నిర్ణయం తీసుకున్నారు. మిగతా 52 సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులకు సరిపడే స్థలాలను అన్వే షించాలని, పబ్లిక్ యుటిలిటీ కింద సేకరించిన స్థలా లు అందుబాటులో ఉంటే.. అక్కడే నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. కాగా, మొదటి దశలో ఆదాయం ఎక్కువగా తెచ్చిపెడుతున్న రంగారెడ్డి, మేడ్చల్, హైదరాబాద్, సంగారెడ్డి జిల్లాల పరిధిలోని సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల నిర్మాణాలకు ప్రాధాన్య మివ్వాలని నిర్ణయించారు. సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులకు వచ్చే క్రయ విక్రయదారులు తమ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ముగిసేంత సేపు మంచి ఆతిథ్యమిచ్చే, ఆహ్లాదంగా ఉండే కార్పొరేట్ లుక్, వెయిటింగ్ హాల్, డ్రింకింగ్ వాటర్, కెఫేటెరియా లాంటి అన్ని సదుపాయాలుండాలని, అవన్నీ ఉండేలా అధునాతన నిర్మాణాలు చేపట్టాలని సీఎం సూచించారు. ఎక్కువ రిజిస్ట్రేషన్లు జరిగే చోట సిబ్బంది కొరత లేకుండా చూడాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఆదాయం తక్కువగా ఉన్న జిల్లాల ఆఫీసుల నుంచి ఎక్కువ పని ఉన్న చోటికి సిబ్బందిని సర్దుబాటు చేయాలని ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర అధికారిక చిహ్నంపై చిత్రకారులు రుద్ర రాజేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్చించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ పలు నమూనాలను పరిశీలించారు. తుది నమూనాపై సీఎం పలు సూచనలు చేశారు. ఇప్పటికే తెలంగాణ కోడ్ టీఎస్ స్థానంలో టీజీని తీసుకొచ్చారు. టీఎస్ స్థానంలో టీజీని అమలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే.



## విచారణకు వస్తున్నా... వీడియో విడుదల చేసిన ప్రజ్వల్ రేవణ్ణ

2లో



## మోదీ మరోసారి ప్రధాని కాబోరు... ఇది నా గ్యారెంటీ: రాహుల్ గాంధీ

2లో



2లో

## 'ఉగ్ర' సంబంధీకులకు ఉద్యోగాలు రావు రాళ్లు రువ్వినా అంతే: అమిత్‌షా



## కవిత బెయిల్ విచారణ రేపటికి వాయిదా

2లో

## రాజకీయ పార్టీల హామీలపై సుప్రీం కీలక వ్యాఖ్యలు



2లో



2లో

**పైరవీ చేసి పదవి తెచ్చుకోవడానికి**

## మాది కాంగ్రెస్ పార్టీ కాదు

**::: బీజేపీ నేత మహేశ్వర్‌రెడ్డి**

**ఘనంగా తెలంగాణ ఆవిర్భావ**

## దశాబ్ది ముగింపు ఉత్సవాలు

**మూడు రోజులపాటు నిర్వహించాలని బీఆర్ఎస్ శ్రేణులకు కేసీఆర్ ఆదేశం**



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి పదేళ్లు పూర్తయిన సందర్భంగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో 'తెలంగాణ దశాబ్ది ముగింపు వేడుకలు' ఘనంగా నిర్వహించాలని బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయించారు. ఇందులో భాగంగా జూన్ 1 నుంచి మూడు రోజులపాటు బీఆర్ఎస్ అధ్వర్యంలో ఘనంగా వేడుకలు జరపాలని ఆదేశించారు. 14 ఏళ్లు పోరాడి తెలంగాణను సాధించి, స్వరాష్ట్రంలో తొలి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి దశాబ్దకాలంపాటు తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలిపిన ఘనత బీఆర్ఎస్ పార్టీ, ప్రభుత్వానిదేనని కేసీఆర్ పునరుద్ఘాటించారు. ఈ చారిత్రక సందర్భంలో దశాబ్ది ముగింపు వేడుకలను ఘనంగా నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పార్టీ సూచనలను అనుసరించి గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి దాకా వేడుకల్లో పెద్దఎత్తున పాల్గొని విజయవంతం


(మిగతా 2వ పేజీలో)


# వేసవి సెలవుల్లో పిల్లలను ప్రకృతి, అందాలను ఆస్వాదించేలా టూరిజం వెళ్లాలి అనుకున్నవారికి రాచకొండ ఫారెస్ట్ చక్కటి ఎంపిక

## దూర ప్రాంతాలకు వెళ్లేకంటే మన చెంతనే ఉన్న రాచకొండ ఫారెస్ట్‌లోని ఆలయాలను సందర్శిస్తే మంచి అనుభవంతోపాటు గుర్తుండిపోయే అనుభూతులు సొంతమవుతాయి









వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గణేష్ సాగర్ : వేసవి సెలవుల్లో పిల్లలను ప్రకృతి అందాలను అద్భుతమైన ఆలయాలను సందర్శించాలని అనుకుంటున్నారా,ఈసారి వేసవి సెలవులు వచ్చినా ఒకవైపు అధిక ఉష్ణోగ్రతలు, మరోవైపు ఎన్నికల వేడి వల్ల చాలామంది విహార యాత్రలకు వెళ్లలేకపోయారు. దీంతో పిల్లలు నిరుత్సాహానికి గురయ్యారు. ఇటీవలే ఎన్నికలు ముగిశాయి. ప్రస్తుతం వర్షాలతో వాతావరణం చల్లబడింది. దీంతో మిగిలిన కొద్ది రోజులు వేసవి సెలవులను సద్వినియోగం చేసుకునేందుకు జనం సన్నద్ధం అవుతున్నారు. విహారయాత్రలకు, ఆలయాల సందర్శనలకు, ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు.అలాంటి వారు దూర ప్రయాణాలు చేసి దుబారా ఖర్చు చేసే బదులు, మన చెంతనే ఉన్న రాచకొండ ఫారెస్ట్ ను సందర్శిస్తే మంచి అనుభవం, గుర్తుండిపోయే అనుభూతులు సొంతమవుతాయి. అడవంటే ఇంత అందంగా ఉంటుందా అనుకునేలా రాచకొండ ఫారెస్ట్ కనువిందు చేస్తుంది. ఇక్కడున్న చారుబండ, పల్లగట్టు వాటర్ పోల్స్, ప్రాచీన శివాలయం, రామాలయం సంకేండ్ల బావి, గిద్దలలోని రాజు గారి కచేరి మండపం, శ్రీ స్వయంభు లింగేశ్వర స్వామి ఆలయం, మహావిష్ణువు ఆలయం, గాలి హిబ్ సాహెబ్ దర్గా, భోగం దాని మంచం, చక్కటి ప్రకృతి, పచ్చని చెట్లు, ఎత్తయిన కొండలు, వాగులు, వంకలు పిల్లల్ని పెద్దల్ని ఆకట్టుకునేలా ఉంటాయి రాచకొండ ఫారెస్ట్



## కవిత బెయిల్ విచారణ రేపటికి వాయిదా

లిక్కర్ స్కామ్ కేసులో కవిత బెయిల్ పిటిషన్ రేపటికి వాయిదా పడింది. జస్టిస్ స్వర్ణకాంత శర్మ విచారణ చేపట్టగా.. సీబీఐ, ఈడీ కేసుల్లో దాఖలైన బెయిల్ పిటిషన్లపై రేపు విచారణ జరగనుంది. ఈ కేసులో బెయిల్ కోరడంతో పాటు అరెస్టు, రిమాండ్‌ను కవిత సవాల్ చేశారు. ఎమ్మెల్సీ కవిత తరఫున ఇవాళ విక్రమ్ చౌదరి వాదనలు వినిపించారు. కవిత అరెస్టులో దర్యాప్తు సంస్థలు చట్టాన్ని ఉల్లంఘించాయని ఆరోపించారు. కవిత తరఫు న్యాయవాది విక్రమ్ చౌదరి పలు కీలక విషయాలను కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. కవితపై కఠిన చర్యలు తీసుకోబో మంటూ సుప్రీం కోర్టులో ఈడీ అండర్ టేకింగ్ ఇచ్చిందని.. కవిత వేసిన రిట్ పిటిషన్ సుప్రీంకోర్టులో పెండింగులో ఉన్న కారణంగా విచారణ ముందుకు సాగడం లేదని ఈడీ సుప్రీంకోర్టుకు లేఖ రాసిందని తెలిపారు. తాము ఇచ్చిన అండర్ టేకింగ్ తదుపరి వాయిదా వరకే అని చెప్పారు. సుప్రీం కోర్టులో కేసు పెండింగులో ఉండగానే 41(ఏ) ప్రకారం సమన్లు జారీ చేశా రని ఆయన గుర్తు చేశారు. సీఆర్పీసీ 161 ప్రకారం మొదట నోటీసులు ఇచ్చినవారు, తర్వాత 41(ఏ)కు ఎందుకు మారారో తెలియద న్నారు. సుప్రీంకోర్టులో విచారణ జరిగుతుండగానే ఈడీ బృందం కవిత ఇంట్లో ఉందని తెలిపారు. అదే రోజు ఈడీ కవితను అరెస్టు చేస్తున్నట్టు ప్రకటించిందన్నారు. ఇదిలా ఉంటే.. జ్యుడీషియల్ కస్టడీలో ఉండగానే కవితను ప్రశ్నించాలంటూ సీబీఐ పిటిషన్ వేసింది. ఆ పిటిషన్‌ను కోర్టు అంగీకరించింది. కానీ కవితకు మాత్రం ఎలాంటి సమాచారం లేదని తెలిపారు. సీఆర్పీసీ నిబంధనల ప్రకారం సీబీఐ ప్రశ్నించాలంటే కవిత వాదన కూడా పరిగణలోకి తీసుకోవాల్సి ఉంటుందని స్పష్టంచేశారు.

# రాచరికపు ఆనవాళ్లు లేకుండా రాష్ట్ర చిహ్నం

## చిత్రకారుడు రుద్ర రాజేశంకు సీఎం సూచన.. రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించాలని స్పష్టీకరణ.. జూన్ 2న ఆవిష్కరణకు అవకాశాలు అంతంత మాత్రమే

హైదరాబాద్: రాచరికపు ఆనవాళ్లు లేకుండా రాష్ట్ర అధికారిక చిహ్నం రూపొందించాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. రాష్ట్ర ప్రజల సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా కొత్త చిహ్నం ఉండాలని స్పష్టం చేశారు. సోమవారం సచివాలయంలో చిత్రకారుడు రుద్ర రాజేశంతో సీఎం సమావేశమయ్యారు. రాష్ట్ర అధికారిక చిహ్నం రూపకల్పనపై చ ర్చించారు. రాజేశం రూపొందించిన పలు నమూనాలను పరి శీలించారు. తుది నమూనాపై పలు సూచనలు చేశారు. గత బీఆర్ఎస్ సర్కారు ప్రభుత్వం రూపొందించిన రాష్ట్ర అధికార చిహ్నంలో చార్మినార్‌తో పాటు కాకతీయ కళాతోరణం గుర్తు లు ఉండగా, వాటిని రాచరిక ఆనవాళ్లుగా పరిగణించి, కొత్త అధికారిక చిహ్నాన్ని రూపొందించాలని కాంగ్రెస్ ప్రభుత్వ తొలి కేబినెట్ సమావేశంలోనే నిర్ణయం తీసుకున్నారు. కాగా జూన్ 2న తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల సందర్భంగా కొత్త అధికారిక చిహ్నంతో పాటు రాష్ట్ర గేయం 'జయ జయహే తెలంగాణ'ను ఆవిష్కరించాలని ముఖ్యమంత్రి ని ర్ణయం తీసుకున్నారు. అయితే కొత్త అధికారిక చిహ్నం రూపకల్పన కసరత్తు ఇంకా కొలిక్కి రాకపోవడంతో జూన్ 2న జరిగే రాష్ట్ర అవతరణ వేడుకల్లో దీనిని ఆవిష్కరించే అవకాశాలు అంతగా లేనట్టేనని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. 'జయ జయహే తెలంగాణ'గీతాన్ని తెలంగాణ రాష్ట్ర గేయంగా ఎంపిక చేసిన ప్రభుత్వం, జూన్ 2న నిర్వహించే బహిరంగ సభలో కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ చేతుల మీదుగా దానిని ఆవిష్కరించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. అందెశ్రీ రాసిన ఈ గేయాన్ని ఎలాంటి మార్పులు లేకుండా రాష్ట్ర గేయంగా ముఖ్యమంత్రి ఎంపిక చేశారు. అయితే 13 నిమిషాల నిడివి కలిగిన ఈ గేయాన్ని అంతర్జాతీయ అతిథులు పాల్గొనే



కార్యక్రమాల్లో పాడడానికి వీలుగా సంక్షిప్తీకరించి మరో వెర్షన్‌ను సైతం రూపొందించాలని సీఎం గతంలో అందెశ్రీకి సూచించారు. జూన్ 2న జరిగే తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొనాల్సిందిగా సోనియాను ముఖ్యమంత్రి కోరనున్నారు. మంగళవారం ఢిల్లీలో ఈ మేరకు ఆమెకు ఆహ్వానం పలకనున్నారు. సోమవారం కేరళ వెళ్లిన సీఎం అటు నుంచి ఢిల్లీకి వెళ్లారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియాగాంధీని జూన్ 2న జరిగే వేడుకలకు ఆహ్వానించి, ఆమె చేతుల మీదుగా తెలంగాణ ఉద్యమకారులను సన్మానించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే.



## పైరవీ చేసి పదవి తెచ్చుకోవడానికి మాది కాంగ్రెస్ పార్టీ కాదు

### ::: బీజేపీ నేత మహేశ్వర్‌రెడ్డి

పైరవీ చేసి బీజేపీ ఎల్పీ లీడర్ పదవిని తెచ్చుకోలేదని... అందరి సమన్వయంతో తనకు అవకాశం కల్పించారని తెలంగాణ రాష్ట్ర బీజేపీ శాసన సభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. అయినా ఉత్తమ్ కుమార్ రెడ్డి గతంలో పీసీసీ అధ్యక్ష పదవిని ఎలా తెచ్చుకు న్నారో మాకు తెలియదా? అని విమర్శలు గుప్పించారు. సోమవారం ఆయన రాష్ట్ర బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... పైరవీ చేసి పదవి తెచ్చుకోవడానికి తమది కాంగ్రెస్ పార్టీ కాదన్నారు. అయినప్పటికీ తాను వారిలా దిగజారి ఆరోపణలు చేయలేనన్నారు. తాను తమ అధ్యక్షుడి అనుమతితోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసేందుకు వెళ్లినట్లు చెప్పారు. ఆర్ ట్యాక్స్, బీ ట్యాక్స్‌పై మాట్లాడినప్పుడు స్పందించని ఉత్తమ్ కుమార్ రెడ్డి యూ ట్యాక్స్‌పై మాట్లాడినప్పుడు మాత్రం స్పందించారంటే ఎంతగా అవినీతి జరుగుతోందో అర్థం చేసుకోవచ్చునని వ్యాఖ్యానించారు. పౌరసరఫరా శాఖలో జరిగిన అవినీతిపై సిట్టింగ్ జడ్జితో లేదా సీబీఐతో విచారణ జరిపించాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తాము 19 ప్రశ్నలతో లేఖ రాస్తే ఒక్క ప్రశ్నకు మాత్రమే ఉత్తమ్ కుమార్ రెడ్డి సమాధానం చెప్పారని విమర్శించారు. తాను చేసిన ఆరోపణలపై ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యక్తిగత విమర్శలకు దిగుతున్నారని మండిపడ్డారు.

## విచారణకు వస్తున్నా... వీడియో విడుదల చేసిన ప్రజ్వల్ రేవణ్ణ



మాజీ ప్రధాని దేవెగౌడ మనవడు, జేడీఎస్ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ తీవ్రస్థాయిలో లైంగిక అఘాయిత్యాల ఆరోపణలు రావడంతో విదేశాలకు పారిపోయిన సంగతి తెలిసిందే. ప్రజ్వల్ రేవణ్ణ, ఆయన తండ్రి హెచ్ డీ రేవణ్ణ లైంగిక దాడుల గురించి ఫిర్యాదులు అందిన నేపథ్యంలో, ఈ కేసులను సిట్ విచారిస్తోంది. తాజాగా, ప్రజ్వల్ రేవణ్ణ ఓ సెల్ఫీ వీడియో విడుదల చేశారు. ఈ కేసులో విచారణ ఎదుర్కొంటానని స్పష్టం చేశారు. మే 31వ తేదీ ఉదయం 10 గంటలకు సిట్ ఎదుట హాజరవుతానని వెల్లడించారు. సిట్ దర్యాప్తునకు పూర్తిగా సహకరిస్తానని ప్రజ్వల్ రేవణ్ణ తన సెల్ఫీ వీడియోలో పేర్కొన్నారు. న్యాయ వ్యవస్థపై తనకు పూర్తిగా నమ్మకం ఉందని అన్నారు. ముందుగా అనుకున్న ప్రకారమే తాను విదేశీ పర్యటనకు వెళ్లానని, పారిపోలేదని వివరణ ఇచ్చారు. ఏప్రిల్ 26న ఎన్నికల ముందు వరకు తనపై ఎలాంటి కేసు లేదని, విదేశీ పర్యటనకు వెళ్లగానే ఆరోపణలు మొదలయ్యాయని ప్రజ్వల్ రేవణ్ణ వ్యాఖ్యానించారు. తనపై రాజకీయ కుట్ర జరుగుతోందని... రాహుల్ గాంధీ, ఇతర కాంగ్రెస్ నేతలు తనపై ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. మే 31న సిట్ విచారణకు హాజరై వివరాలు అందిస్తానని వెల్లడించారు.

## మోదీ మరోసారి ప్రధాని కాబోరు... ఇది నా గ్యారెంటీ: రాహుల్ గాంధీ

నరేంద్ర మోదీ మూడోసారి ప్రధాని కాబో రని... ఇది తన గ్యారెంటీ అని ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ ఓటమి ఖాయమని జోస్యం చెప్పారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బీహార్‌లో ఆయన బహిరంగ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రధాని మోదీ తనను తాను నిజమైన దేశభక్తుడిగా ప్రకటించుకుంటారని... కానీ అగ్నిపథ్ పథకంతో జవాన్లను అవమానించారని విమర్శించారు. సమస్యల నుంచి దృష్టి మరల్చేందుకే ప్రధాని మోదీ తనను దేశం కోసం భగవంతుడు పంపించాడని చెప్పుకుంటారని ఎద్దేవా చేశారు. తానొక నిజమైన దేశభక్తుడినని ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. అందుకే ఆయన మరోసారి ప్రధాని కావడం కష్టమే అన్నారు. రాజ్యాంగాన్ని మార్చాలన్న కాషాయ పార్టీ కుట్రలను తాము తిప్పికొడతామని పేర్కొన్నారు. ఇండియా కూటమికి ఆదరణ లభిస్తోందని... విజయం ఖాయమన్నారు. ఇండియా కూటమి అధికారంలోకి రాగానే అగ్నిపథ్‌ను తొలగిస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వంలో ఉన్న 30 లక్షల ఖాళీలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. నెల నెలా ప్రతి మహిళా బ్యాంకు ఖాతాలో రూ.8500 జమ చేస్తామన్నారు. ఎన్నికల తర్వాత బీజేపీ ఓడిపోతుందని... అప్పుడు మోదీని ఈడీ ప్రశ్నించడం ఖాయమన్నారు. అదానీ గురించి ఈడీ అడిగితే... 'తనకు తెలియదు... దేవుడు చెప్పాడు' అని మోదీ అంటారని ఎద్దేవా చేశారు. మోదీ సుదీర్ఘ ప్రసంగాలు చేస్తారని... ప్రజలను విడదీసే ప్రయత్నాలు చేస్తారని ఆరోపించారు. కానీ దేశంలోని యువతకు ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో చెప్పాలన్నారు. విభజన రాజకీయాలు చేయకుండా... నిరుద్యోగిత వంటి అంశాలపై దృష్టి సారించాలని సూచించారు.





## మెగా ఎంటర్ప్రైజెస్ వారి నంది పురస్కారం అందుకున్న సామాజిక కార్యకర్త వేల్పుల శంకర్

వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి మే 27సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం కోహెడ మండల కేంద్రానికి చెందిన సామాజిక కార్యకర్త డా.జయ్ శంకర్ కు మెగా ఎంటర్ప్రైజెస్ వారి నంది పురస్కారాలు మహోత్సవం 2024 కార్యక్రమం డైరెక్టర్ శిరీష రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం బిర్లా భాస్కర ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో నంది అవార్డు పొందడం జరిగింది.తను చేసిన సేవలకు గాను కరోనా సమయం తన ద్విచక్ర వాహనం పై ఫ్లెక్సీలు రికార్డింగ్ తో ప్రజలను అవగాహనా కలిపించి.తన స్వంత ఖర్చులతో తిరిగి కోహెడ మండలం లోని 27 గ్రామాలలో వాడవదలకు వెళ్లి కరోనా వ్యాధి నుండి ప్రజలు ఎలా రక్షించుకోవాలని తెలపడం జరిగింది. వివిధ ప్రభుత్వం పాఠశాలల్లో విద్యార్థిని విద్యార్థులకు మాస్క్ లు, సానిటైజర్ డబ్బాలు స్టాండ్లు ఇచ్చినందుకు గాను ఇవ్వడం జరిగింది. ఈ అవార్డు తీసుకున్న సందర్భంగా వేల్పుల శంకర్ మాట్లాడుతూ కరోనా గ్రామీణ ప్రాంతానికి వస్తున్న సందర్భంలో ద్విచక్ర వాహనంపై చేసినటువంటి అవగాహన కార్యక్రమం, స్కూల్ పిల్లలకు మాస్కులు మంచడం జరిగింది. ఈ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉంది. రానున్న రోజులలో మరింత ప్రజలకు దగ్గర అయ్యేటువంటి సేవా కార్యక్రమలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో విశాల శ్రావణ్ రెడ్డి శిశు సంక్షేమ శాఖ నెంబర్ నటుడు రవి శివతేజ (స్వామి) అను అను ప్రసాద్ ( ఆరోగ్య టిప్స్ చెప్పేవారు ) భాస్కర్ (ప్రముఖ వంటల మాస్టర్ ) కిరణ్ నటుడు మధు బాబు సీరియల్ నటుడు రుద్ర శ్రీనివాస్ జహీరాబాద్ మాతాజీ ముంతాజ్ సీరియల్ నటీ శశి సీరియల్ నటుడు ప్రణయ్ కుమార్ మ్యూజిక్ డైరెక్టర్ గాయకులు కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కొత్త క్రిమినల్ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి జిల్లా అదనపు ఎస్పీ వినోద్ కుమార్

వార్త మిర్రర్: జగిత్యాల జిల్లా ప్రతినిధి :మే27:జులై నుంచి అమల్లోకి రానున్న కొత్త క్రిమినల్ చట్టాలపై పోలీసు అధికారులు సిబ్బంది అవగాహన కలిగి ఉండాలని జిల్లా అదనపు ఎస్పీ వినోద్ కుమార్ అన్నారు సోమవారం జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో కొత్త చట్టాలపై అవగాహన శిక్షణ కార్యక్రమాన్ని అదనపు ఎస్పీ ప్రారంభించారు ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ కొత్తగా రూపొందించిన మూడు చట్టాలు భారతీయ న్యాయ సంహిత భారతీయ నాగరిక్ సురక్ష సంహిత భారతీయ సాక్ష్యా అధినియమన్నారు2023లో చేసిన ఈ మూడు చట్టాలు రానున్న జూలై 1 2024 నుండి అమలులోకి రానున్నాయని తెలిపారు అందులో బాగంగా వీటి గురించి జిల్లాలోని పోలీసు అదికారులకు సిబ్బందికి శిక్షణ కార్యక్రమని నిర్వహించడం జరుగుతుందన్నారుఈ మూడు కొత్త క్రిమినల్ చట్టాలలో సమకాలీన కాలం వాడుకలో ఉన్న సాంకేతికతలకు అనుగుణంగా అనేక కొత్త నిబంధనలు చేర్చడం జరిగిందని బాధిత వ్యక్తుల హక్కులను పరిరక్షించడం నేరాల విచారణను సమర్ధవంతంగా నిర్వహించడానికి అనుగుణంగా కొత్త క్రిమినల్ చట్టాలకు చాలా రూపొందించడం జరిగిందన్నారు క్రిమినల్ చట్టాల సూక్ష్మ నైపుణ్యాలను కొత్త సాంకేతిక పరిజ్ఞానం ఉన్న సమాజానికి వాటి ఆచరణాత్మక ఉపయోగం చుట్టూ జరుగుతున్న నేరాల గురించి అదనపు ఎస్పీ వినోద్ కుమార్ క్లుప్తంగా వివరించారు కొత్త చట్టాల వర్తింపు నేరాలు దానికి సంబంధించిన కేసులతో వ్యవ హరిస్తున్నప్పుడు వాటిని ఎలా గ్రహించాలనే దానిపై పోలీసు శాఖకు చెందిన డిఎస్పీ నుండి కానిస్టేబుల్ ఉద్యోగులకు శిక్షణ ఇవ్వనున్నట్లు అదనపు ఎస్పీ వినోద్ కుమార్ తెలిపారు





## విత్తనాల కొనుగోలులో జాగ్రత్తలు పాటించాలి

మందమర్రి మే 27: వార్త మిర్రర్ ప్రతినిధి రైతులు విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో తగిన జాగ్రత్తలు వహించాలని మండల వ్యవసాయ అధికారి రాజేశం సూచించారు. సోమవారం మండలంలోని శంకర్ పల్లి, చిర్రకుంట గ్రామపంచాయతీ పరిధిలోని రైతులకు విత్తనాల కొనుగోలు సమయాలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, లూజుగా ఉన్న విత్తన సంచులు కొనుగోలు చేయరాదని సూచించారు. అధీకృత లైసెన్స్ కలిగి ఉన్న డీలర్ ల నుండి మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు. తప్పనిసరిగా విత్తనాలు కొనుగోలు చేసినప్పుడు తప్పనిసరిగా రసీదు పొంది, ఆ రసీదును, విత్తన సంచులను పంట కోత పూర్తయ్యే వరకు భద్రపరుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారి ముత్యం తిరుపతి, శంకర్ పల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి రాజేష్, కారోబార్ హర్ష, రైతులు ఓడ్నాల కొమురయ్య, రాంచందర్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

### సిద్దిపేట త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్

### చిన్నకోడూరు ఎస్సై బాలకృష్ణ



వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి మే 27సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండల కేంద్రంలో చిన్నకోడూరు ఎస్సై బాలకృష్ణ, చిన్నకోడూర్ అగ్రికల్చర్ ఆఫీసర్ జయంత్ కలసి మండల కేంద్రంలో, సిద్దిపేట త్రి టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామంలో ఉన్న సీడ్స్,ఫర్టిలైజర్ షాప్ లో త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్ అగ్రికల్చర్ ఆఫీసర్ ప్రియదర్శిని తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఇరువురు అధికారులు మాట్లాడుతూ సిద్దిపేట పోలీస్ కమిషనర్ అనురాధ ఐపీస్ ఆదేశానుసారం సీడ్స్ అండ్ ఫర్టిలైజర్ షాపులలో తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా స్టాక్ రిజిస్టర్, డెలివరీ రిజిస్టర్, బిల్ బుక్, తదితర రికార్డ్స్ తనిఖీ చేసి షాప్ లో ఉన్నా సీడ్స్,ఫర్టిలైజర్ పరిశీలించారు.నకిలీ విత్తనాలు, కాలం చెల్లిన విత్తనాలు, కాలం చెల్లిన పురుగుమందులు, నకిలీ పురుగు మందులు అమ్మే వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.మండల వ్యాప్తంగా తరచుగా షాపులను తనిఖీ చేయడం జరుగుతుందని, రైతులను మోసం చేయాలని చూసే షాపు యజమానులపై కఠినంగా వ్యవహరిస్తామని, రైతులు కూడా అప్రమత్తంగా ఉండి వ్యవసాయ అధికారులు సూచించిన విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు. రైతులు ఏ షాపులో కొన్న తప్పకుండా బిల్ తీసుకోవాలని సూచించారు. గ్రామాలలో విడి విత్తనాలు, ఎక్కడైనా నకిలీ విత్తనాలు ఉన్నట్లు నకిలీ పురుగు మందులు కాలం చెల్లిన పురుగుమందులో విత్తనాలు ఎవరైనా అమ్ముతున్నట్లు సమాచారం వస్తే వెంటనే డయల్ 100 లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ సమాచారం అందించాలని సూచించారు.

# కరాటే లో బ్లాక్ బెల్ట్ సాధించిన తుంగూర్ క్రీడాకారిణి గొల్లపెల్లి శృతి



వార్త మిర్రర్: జగిత్యాల జిల్లా ప్రతినిధి: మే 27: కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఈ నెల 26 వ తేదీ ఆదివారం రోజున ఒకినావా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన కరాటే బెల్ట్ లు మరియు సర్టిఫికెట్ ల ప్రధానోత్సవ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం తుంగూర్ గ్రామానికి చెందిన గొల్లపెల్లి శృతి పాల్గొని కటా కుమితే ఫైట్ అంశాల్లో విశేష ప్రతిభ కనబర్చి కరాటే లో ప్రతిష్టాత్మకమైన బ్లాక్ బెల్ట్ సాధించి కరీంనగర్ రూరల్ ఏసీపీ వెంకటరమణ చీఫ్ ఎగ్జామినర్ వసంత్ కుమార్ చేతుల మీదుగా బ్లాక్ బెల్ట్ మరియు సర్టిఫికెట్ అందుకుందని కోచ్ జగిత్యాల జిల్లా కరాటే అసోసియేషన్ అధ్యక్షులు మర్రిపెల్లి శ్రీనివాస్ తెలిపారుఈ సందర్భంగా కోచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ గత 12 సంవత్సరాల క్రితం బీర్ పూర్ మండలం లోని తుంగూర్ ప్రభుత్వ పాఠశాల కరాటే శిక్షణ ప్రారంభించి ఇప్పటి వరకు వివిధ స్థాయిలో బెల్ట్ సాధించటమే కాకుండా 32 రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో 28 పథకాలు 16 జాతీయ స్థాయి పోటీల్లో 14 పథకాలు సాధించి అంతర్జాతీయ పోటీల్లో పథకం సాధించటమే ధ్యేయంగా సాధన చేస్తున్నట్లు వివరించారుబ్లాక్ బెల్ట్ సాధించిన శృతి మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా శిక్షణ ఇస్తున్న కోచ్ కి నా శిక్షణ కు సహకరించిన తల్లితండ్రులకు మరియు శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారుబ్లాక్ బెల్ట్ సాధించిన క్రీడాకారిణి కరీంనగర్ రూరల్ ఎసీపి వెంకట రమణ కరాటే అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కె వసంత్ కుమార్ సీనియర్ కరాటే మాస్టర్ యం లింగయ్య ఎ కాంతారావు టి నరేష్ ఎ సంతోష్ ఆర్ రాము తదితరులు అభినందించారు

# యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయ హుండీకి భారీ ఆదాయం

### వేసవి, వీకెండ్ సెలవులతో దేశ నలుమూలల నుంచి వస్తున్న భక్తులతో కిటకిటలాడుతున్న యాదాద్రి క్షేత్రం



యాదాద్రి వార్తా మిర్రర్ ప్రతినిధి తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం ఈ పుణ్యక్షేత్రం వేసవి సెలవులతో భక్తులతో కిటకిటలాడిపోతుంది వీకెండ్ కావడంతో యాదాద్రి ఆలయానికి భారీ ఆదాయం సమకూర్నట్లు ఆలయ అధికారులు తెలిపారు.శ్రీలక్ష్మీనరసింహస్వామిని దర్శి కునేందుకు భక్తులు భారీ సంఖ్యలో భారీ తీరారు.యాదాద్రి గుట్ట ఆలయం శుక్రవారం, శనివారం, ఆదివారం, సోమవారం, భక్తులతో నిండిపోయింది. భక్తులు ఉదయం నుంచే క్యూలైనల్లో బారులు తీరారు. ఇక, స్వామివారికి మొక్కుల రూపంలో కానుకలను సమర్పించుకున్నారు. గత మూడు రోజుల్లో స్వామివారిని 2 లక్షల 35 వేల మంది భక్తులు దర్శించుకొని మ్నెక్కులు తీర్చుకున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఆలయ ఖజానాకు వివిధ రూపాల్లో రూ.2.12 కోట్ల ఆదాయం వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. కేవలం తెలంగాణ రాష్ట్రం నుంచే కాకుండా వివిధ రాష్ట్రాల నుంచి కూడా భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసారు. ఇక, స్వామివారి స్పెషల్ దర్శనానికి రెండు గంటల సమయం పడితే, ఫ్రీ దర్శనానికి సుమారు నాలుగు గంటల సమయం పట్టిందని అధికారులు తెలిపారు. ఆలయ మండపాలన్నీ భక్తులు నిర్వహించిన మొక్కు పూజలతో సందడిగా నెలకొన్నాయి. ఇక, ఈ వీకెండ్‌లో ఉదయం నుంచి రాత్రీ ఆలయంలో విపరీతమైన రద్దీ కొనసాగినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

# బుగ్గారం లో ప్రెస్ క్లబ్ కార్యాలయం ప్రారంభం

### ప్రారంభకులుగా చుక్క గంగారెడ్డి

### ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేముల సుభాష్

### పాత్రికేయులు ప్రజలకు ప్రభుత్వాలకు వారదులుగా పని చేయాలి

### అధ్యక్షుడు దూడ జీవన్



బుగ్గారం:వార్త మిర్రర్ :జగిత్యాల జిల్లా ప్రతినిధి: మే 27:జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో సోమవారం అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రెస్ క్లబ్ కార్యాలయాన్ని ఆలిండియా మీడియా అసోసియేషన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు చుక్క గంగారెడ్డి ప్రారంభించారు ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేముల సుభాష్ హాజరయ్యారు ఈ కార్యక్రమంలో కార్యాలయ ప్రారంభకులు చుక్క గంగారెడ్డి మాట్లాడుతూ సమాజంలో పాత్రికేయుల పాత్ర ఎంతో కీలకం అని ప్రారంభకులుగా నన్ను పిలిచినందుకు ఎంతో సంతోషమని ప్రెస్ క్లబ్ బుగ్గారం వారికి కృతజ్ఞతలు అభినందనలు తెలిపారు. పాత్రికేయులు ప్రజలకు - ప్రభుత్వాలకు వారధిగా నిస్వార్థం తో పని చేయాలన్నారు సంఘాలకు అతీతంగా రాజకీయాలకు అతీతంగా ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి వాటి పరిష్కార దిశగా వార్తా కథనాలు ప్రచురించాలని సూచించారు కొద్ది కాలంలోనే బుగ్గారం మండల ప్రెస్ క్లబ్ కార్యాలయ ఏర్పాటు కు కృషి చేసిన నూతన కార్యవర్గాన్ని ఆయన అభినందించారు ముఖ్య అతిథిగా హాజరైన వేముల సుభాష్ మాట్లాడుతూ పత్రికలలో చిన్న పెద్ద అనేది ముఖ్యం కాదు వార్త ఎంత నిజాయితీగా ఉంది ఉపయోగకరంగా ఉంది అనేది ముఖ్యం అని అన్నారు ప్రజల సమస్యలను మా ప్రభుత్వ దృష్టికి నాయకుల దృష్టికి తీసుకు వస్తె వెంటనే వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దూడ జీవన్ మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ కార్యాలయం ఏర్పాటు కొరకు సహకరించిన ప్రజాప్రతినిధులకు తోటి జర్నలిస్టు మిత్రులకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ప్రజలకు అందుబాటులో జర్నలిస్టులు ఉండాలనే ఉద్దేశంతో కార్యాలయం ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. పత్రికలు నిజాలను వాస్తవాలను ప్రజల సమస్యలను రాస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కమిటీ కార్యవర్గం సభ్యులు బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు నగునూరి నర్సాగౌడ్ భారత రాష్ట్ర సమితి మండల అధ్యక్షుడు గాలిపల్లి మహేష్ మాజీ సర్పంచ్ సుద్దాల శరత్ చందర్ శ్రీ గ్లోబల్ పాఠశాల ప్రిన్సిపల్ నక్కరాజు మాజీ ఎంపీటీసీ నగునూరి చిన్న రామగౌడ్ మండల అభివృద్ధి కమిటి కో కన్వీనర్ పెద్దన వేణి రాగన్న వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు



## సంస్థాన్ లో ఓటు హక్కును వినియోగించుకున్న మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి సంస్థాన్ నారాయణపురం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో భాగంగా తన స్వగ్రామం సంస్థాన్ నారాయణపురంలో తమ ఓటు హక్కును వినియోగించుకున్న మాజీ ఎమ్మెల్సీ ప్రభాకర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒకరు వినియోగించుకోవాలని, ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతి పట్టభద్రుడు తమ ఓటును వినియోగించుకోవాలని కోరారు, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాకేష్ రెడ్డి 30 వేల మెజార్టీ ఓట్లతో గెలుస్తారని తెలిపారు, ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సికిలమెట్ల శ్రీహరి, తెలంగాణ బిక్షం, శ్రీనివాస్, రిపోర్టర్ శ్రీశైలం యాదవ్, తదితరులు పాల్గొన్నారు



## నూతన బుక్ స్టాల్ ప్రారంభం

మందమర్రి మే 27: వార్త మిర్రర్ ప్రతినిధి యూఎఫ్ఏ మహిళా స్వయం సహాయక పొదుపు శిక్షణ, ఉపాధి సంస్థ ప్రోత్సాహంతో పట్టణంలోని పాత బస్టాండ్ శివాని ఉన్నత పాఠశాల సమీపంలో యుఎఫ్ఏ ఇన్ఫోసిస్ పేరుతో జే స్వర్ణలత, బి భాగ్యలక్ష్మి లు నూతనంగా బుక్ స్టాల్, స్టేషనరీ షాపు ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యుఎఫ్ఏ వ్యవస్థాపకులు యూఎఫ్ఏ యాకూబ్ పాషా, మహిళా చైర్ పర్సన్ జాడి కళ్యాణి, రాష్ట్ర కోశాధికారి ఫౌజియా బేగం లు హాజరై, రిబ్బన్ కట్ చేసి, షాపును ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ,యూఎఫ్ఏ ప్రోత్సాహంతో ప్రారంభించిన షాపు దినదిన అభివృద్ధి చెంది, వారు మంచి లాభాలు ఆర్జించి, ఆర్థికంగా నిలదొక్కుకొని, ఇతరులకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో షాప్ నిర్వాహకులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పాఠశాల సమయాల్లో మార్పు పై పునః పరిశీలించాలి



వార్త మిర్రర్: జగిత్యాల జిల్లా ప్రతినిధి: మే 27:తెలంగాణలో అధికారులు విడుదల చేసిన 2024 25 విద్యా సంవత్సర క్యాలెండర్ లో పాఠశాల సమయంలో మార్పుల పైన పునః పరిశీలించాలని సెకండరీ గ్రేడ్ టీచర్స్ యూనియన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి మహేష్ గౌడ్ సోమవారం పత్రిక ప్రకటన విడుదల చేసారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలో చదివేది చిన్నారులైనందున వారు ఉదయం తొందరగా నిద్ర లేవని కారణంగా మరియు ప్రముఖ విద్య వేత్తలు సూచించిన విధంగా గత సంవత్సరం మాదిరిగా అన్ని తరగతుల విద్యార్థులకు ఉదయం



9.30 పాఠశాల ప్రారంభించేలా చూడాలని మరియు అలాగే ఈ సంవత్సరం నుండి ప్రాథమిక పాఠశాల లో ఎఫ్ ఎల్ ఎన్ ను రద్దు చేసి ఉపాధ్యాయులు స్వేచ్ఛ పూరిత వాతావరణం లో బోధన నిర్వహించేలా చూడాలని వెంటనే ప్రభుత్వం ఆ దిశగా పునఃపరిశీలించాలని కోరారు మరియు అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పర్యవేక్షిస్తున్న ప్రధానోపాధ్యాయులకు, ఉపద్యాయులకు సంపాదిత సెలవులు మంజూరు చెయ్యాలని పాఠశాల లో వెంటనే స్కావెంజర్ల ను నియమించాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మ్యాన సాగర్,జైశెట్టి విజయ్ బోగ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



## జగిత్యాల మున్నూరుకాపు సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన వొడ్నాల రాజశేఖర్

వార్త మిర్రర్: జగిత్యాల జిల్లా ప్రతినిధి: మే 27:జగిత్యాల జిల్లా మున్నూరుకాపు సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన వొడ్నాల రాజశేఖర్ ప్రధాన కార్యదర్శి చిట్ల రమణ ఎన్నికైన సందర్భంగా ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ను వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించి కృతజ్ఞతలు తెలపి అభినందించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జిల్లా అధ్యక్షుడు వొడ్నాల రాజశేఖర్ ప్రధాన కార్యదర్శి:చిట్ల రమణ మున్నూరుకాపు కుల బంధావులకు శుభాకాంక్షలు తెలిపారు ఎల్లవేళలా తన సహాయ సహకారాలు అందిస్తాఅని తెలిపారు ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు కులబంధావులు రాచకొండ శ్రీరాములు సొల్ల భీమన్న తీగల వెంకన్న జున్ను రాజేందర్ చౌటపెల్లి సతన్న గోపు రాజారెడ్డి కోల శ్రీనివాస్ మంగలారపు మహేష్ లైశెట్టి వెంకన్న తాడేపు రమణ బందారి విజయ్మ సంగి శేఖర్ బాబు మహేష్ శీలం సురేందర్ శీలం ప్రవీణ్ పుప్పాల గంగాధర్ అత్తినేని నరేష్ పులిశెట్టి నారాయణ ఆరే మల్లేశం అని మార్గం నరేష్ నత్థి రాజకుమార్ బైన మహేష్ లైశెట్టి శంకర్ వొజ్జల శ్రీనివాస్ లు పాల్గొన్నారు



## మద్యానికి బానిసై

మందమర్రి మే 27: వార్త మిర్రర్ ప్రతినిధి పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని 3వ జోన్ కు చెందిన మేకల రవి (47) మద్యానికి బానిసై, గడ్డి మందు తాగి, ఆత్మహత్య చేసుకొని, మృతి చెందాడు. పట్టణ ఏఎస్ఐ మజీద్ మాట్లాడుతూ, కూలి పని చేసుకుని జీవించే రవి మద్యానికి బానిసై, తాగడానికి డబ్బులు కావాలంటే తరచు భార్యను వేధించే వాడని, ఆదివారం సైతం మద్యం తాగేందుకు డబ్బులు కావాలని భార్యతో గొడవ పడ్డాడని తెలిపారు. ఆమె డబ్బులు ఇవ్వకపోవడంతో మద్యం మత్తులో గడ్డి మందు తాగి, ఆత్మహత్యకు పాల్పడ్డాడన్నారు. కుటుంబ సభ్యులు వెంటనే రవి ని హుటాహుటిన ఆసుపత్రికి తీసుకు వెళ్తుండగా, మార్గమధ్యంలో మృతి చెందాడని తెలిపారు. ఈమేరకు రవి కుటుంబ సభ్యులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు చేస్తున్నామన్నారు.



## బెల్లంపల్లి ఎంఈఓ ను సస్పెండ్ చేయాలి

మందమర్రి మే 27: వార్త మిర్రర్ ప్రతినిధి జిల్లాలోని బెల్లంపల్లి మండలం, పట్టణంలో ఎలాంటి విద్యాశాఖ అనుమతులు లేకుండానే ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాల ఏర్పాటు అవుతున్న, మండల ఎంఈఓ అధికారి చూసి చూడనట్లు వ్యవహరిస్తూ, ప్రైవేట్ పాఠశాలలకు కొమ్ముకాస్తున్నారని, వెంటనే ఆయనను సస్పెండ్ చేయాలని జాతీయ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు షేక్ సల్మాన్ పాషా డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం కార్యాలయ ఏఓ రాజేశ్వర్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం పాషా మాట్లాడుతూ, బెల్లంపల్లి పట్టణంలో నూతనంగా అభ్యాస పాఠశాలను విద్యాశాఖ నుండి, ఇతర శాఖల నుండి ఎలాంటి అనుమతులు లేకుండా ఏర్పాటు చేస్తున్నారని, జిల్లా విద్యాధికారికి ఫిర్యాదు చేయగా, ఆయన మండల ఎంఈఓ కు అనుమతులు లేని పాఠశాలలను మూసివేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. కానీ ఎంఈఓ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ, సదరు ప్రైవేటు పాఠశాలలతో లాలూచీ పడి, ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. వెంటనే సదరు ఎంఈఓ పై చర్యలు తీసుకొని, ఆయనను సస్పెండ్ చేయడంతో పాటు అభ్యాస పాఠశాల యాజమాన్యంపై సైతం చట్ట రీత్యా చర్యలు తీసుకొని, పాఠశాలను సీజ్ చేసి, అనుమతులు సైతం ఇవ్వద్దన్నారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో బిసి విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నస్పూర్ అఖిల్, నాయకులు రియాజ్, సతీష్ పాల్గొన్నారు.

# సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి

### కాంట్రాక్ట్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

### -జాతీయ ఆరోగ్య మిషన్ జగిత్యాల ఇంచార్జ్ వెన్న మహేష్

వార్త మిర్రర్: జగిత్యాల ప్రతినిధి : మే27:ఎన్.హెచ్ఎం ఆల్ క్యాడర్స్ కు సంబంధించిన ఉద్యోగులను రెగ్యులరేషన్ చేయాలని అలాగే సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని జాతీయ ఆరోగ్య మిషన్ ఏఐటీయూసీ జగిత్యాల ఇంచార్జ్ వెన్న మహేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం జగిత్యాల లో మాట్లాడుతూ 2018 నుండి 2024 వరకు ఆల్ క్యాడర్స్ కు 510 జీవో ప్రకారం వేతనం పెంచాలని ఎన్.హెచ్ఎం చాలా సంవత్సరాలుగా సేవలందిస్తున్న ఆల్ క్యాడర్స్ ఉద్యోగులను ఉద్యోగ భద్రత కల్పించాలని హెల్త్ కార్డ్స్ ఇవ్వాలన్నారు. హెల్త్ ఇన్సూరెన్స్ ఉద్యోగికి వారి కుటుంబ సభ్యులకి ఆరోగ్య పరిరక్షణ కల్పించాలన్నారు. రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా మూలవేతనం చెల్లించాలని కోరారు ఎన్ హెచ్ ఎం ల్ క్యాడర్స్ ఉద్యోగులను రెగ్యులర్ నియామకాలలో వయసుతో నిమిత్తం లేకుండా 80 శాతం వెయిటేజ్ ద్వారా నియామకాలు చేపట్టాలని అన్నారు వైద్య ఆరోగ్యశాఖలో ఉన్న ఖాళీలలో ఎన్ హెచ్ఎం ఉద్యోగులను క్యాడర్ వైస్ విలీనము చేయాలని అన్నారు ఎన్.హెచ్ఎం మహిళా ఉద్యోగులకు ప్రసూతి సెలవులు 180 రోజులు వేతనంతో కూడిన సెలవులు మంజూరు చేయాలని ఎన్.హెచ్ఎం ఉద్యోగులందరికీ సంవత్సరానికి 35 క్యాజువల్ లీవ్స్ మంజూరి చేయాలన్నారు. ఎన్.హెచ్ఎం ఉద్యోగి మరణించినట్లయితే వారి కుటుంబంలో




ఒకరికి అర్హతను బట్టి ఉద్యోగం ఇవ్వాలని కోరారు ఎన్.హెచ్ఎం జీఓ నంబర్ 510 లో మిస్ అయిన క్యాడర్లందరికీ కూడా వేతనం పెంచే విధంగా ఒక నూతన కమిటీని వేసి న్యాయం జరిగేలా చూడాలన్నారు ఇప్పటికే 6 రాష్ట్రాలలో హర్యానా మణిపూర్ హిమాచల్ ప్రదేశ్ మహారాష్ట్ర పంజాబ్ ఒడిస్సా రాష్ట్రాలలో ఎన్ హెచ్ఎం ఉద్యోగులను రెగ్యులరైజేషన్ చేసారని గుర్తు చేశారు తెలంగాణ రాష్ట్రంలో కూడా ఆఫీస్ బాయ్ నుండి నర్సింగ్ ఆఫీసర్ వరకు అల్ క్యాడర్స్ ఉద్యోగులను తెలంగాణ లో ఎన్.హెచ్ ఎం వెంటనే క్రమబద్ధీకరించాలన్నారు

# నకిలీ ప్రత్తి విత్తనాలు రవాణా చేస్తున్న నలుగురు అరెస్టు

### రూ.5లక్షల 260 కిలోల నకిలీ విత్తనాలు స్వాధీనం

### డిఎస్పి రాజశేఖర్ రాజు



మిర్యాలగూడ, మే 27:- (వార్త మిర్రర్) నకిలీ ప్రత్తి విత్తనాలు రవాణ చేస్తున్న నలుగురిని అరెస్టు చేసి వారి నుండి సుమారు 5లక్షల రూపాయల విలువ కలిగిన 260 కిలోల నకిలీ విత్తనాలు స్వాధీనం చేసుకున్నామని మిర్యాలగూడ డీఎస్పి కె. రాజశేఖర్ రాజు తెలిపారు. సోమవారం మిర్యాలగూడ ఒన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నకిలీ విత్తనాలపై ఉక్కు పాదం మోపాలని ప్రభుత్వ ఆదేశాలు, జిల్లా ఎస్పి చందన దీప్తి ఆదేశాలమేరకు నకిలీలు అరికట్టడంలో భాగంగా ఈ నెల25న ఉదయం 10గంటలకుపట్టణంలోని ఈదులగూడ చౌరాస్తాకు ఒన్ టౌన్ పోలీస్ వెళ్లగా పోలీసులను చూసి ఒక వ్యక్తి అతని వద్ద ఆరు తెల్లని బస్తాలు వదిలి పారిపోయాడని తెలిపారు. తెల్ల




బస్తాలలో ఉన్న వాటి గురించి పరిశీలించేందుకు ఎంఎఒను పిలిపించి నకిలీ విత్తనాలు అని నిర్ధారించిన తర్వాత కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారని తెలిపారు. దర్యాప్తు చేస్తుండగా మిర్యాలగూడ రైల్వే స్టేషన్ వద్ద గ్రంధవల్ల శ్రీరంగను పట్టుకుని విచారించగా గునుగుంట్ల వీర మణికంఠ అలియాస్ అయ్యప్ప, ముంద్రు మల్లిఖార్జున్ అలియాస్ అనిల్ చౌదరి, కోట సాంబశివరావు గురించి వివరించాడన్నారు. వాడపల్లి చెక్ పోస్టు వద్ద నకిలీ విత్తనాల వ్యాపారులను కలవడానికి వెళ్లనున్నట్టు తెలిపారన్నారు. ఆ ముగ్గురిని అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టగా నేరం ఒప్పుకున్నారాన్నారని వారి నుండి విత్తనాలు స్వాధీనం చేసుకున్నామని, అరెస్టు చేసి కోర్టులో హాజరు పర్చామని తెలిపారు. ఈ ముఠాలోని ఒకరు పరారీలో ఉన్నాడన్నారు. పెండ్యాల జగదీశ్వర్ రావు నుండి నకిలీ విత్తనాలు కొనుగోలు చేసే వారని తెలిపారు. మంద్రు మల్లిఖార్జున్ అలియాస్ అనిల్ చౌదరి పై మందమర్రి పోలీస్ స్టేషన్ లో 3, తాండూరు ఒక కేసు, కోట సాంబశివరావు పై భీమిలి, కన్నేపల్లి పోలీస్ స్టేషన్లలో కాసులున్నాయని ఆయన అన్నారు. కేసును ఛేదించిన డిఎస్పి కె.రాజశేఖర్ రాజు, ఒన్ టౌన్ ఇన్స్పెక్టర్ జి.సుధాకర్, ఎస్ఐ ఎం. రవికుమార్, కానిస్టేబుల్స్ ఎస్.వెంకటేశ్వర్లు, జి. హుస్సేన్, పీ. నాగరాజులను ఎస్పీ చందనదీప్తి అభినందించి క్యాష్ రివార్డును ప్రకటించారు.

# ఐఎన్టీయూసీ బెల్లంపల్లి రీజియన్ ఇంచార్జ్ గా కాంపెల్లి సమ్మయ్య

### -సన్మానించిన యూనియన్ నాయకులు

మందమర్రి మే 27: వార్త మిర్రర్ ప్రతినిధి సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్(ఐఎన్టీయూసీ)బెల్లంపల్లి రీజియన్ ఇంచార్జ్ గా యూనియన్ కేంద్ర కమిటీ సీనియర్ ఉపాధ్యక్షుడు కాంపెల్లి సమ్మయ్య నియమితులయ్యారు. ఈ సందర్భంగా సోమవారం పట్టణంలోని యూనియన్ కార్యాలయంలో యూనియన్ నాయకులు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సమ్మయ్య మాట్లాడుతూ, సింగరేణి వ్యాప్తంగా కార్మికులు కాంగ్రెస్ పార్టీకి 12 అసెంబ్లీ స్థానాల్లో విజయం అందించారని, అదే విధంగా సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో సైతం 11 ఏరియాలకు గాను 6 ఏరియాలో కాంగ్రెస్ అనుబంధ ఐఎన్టీయూసీ విజయం సాధించిందని గుర్తు చేశారు. సింగరేణి కార్మికుల హక్కుల సాధన, సమస్యల పరిష్కారం, సింగరేణి అభివృద్ధికై సింగరేణి వ్యాప్తంగా ఐఎన్టీయూసీని బలోపేతం చేసే దిశగా సింగరేణిలోని మూడు రీజియన్ లకు యూనియన్ ఉపాధ్యక్షులను ఇన్చార్జిలుగా నియమించడం జరిగిందని తెలిపారు. బెల్లంపల్లి రీజియన్ పరిధిలో యూనియన్ ను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానన్నారు. సింగరేణి కార్మికులకు సొంతింటి పథకం అమలు, ఐటి మినహాయింపుల నుండి ఊరట, సంస్థకు నూతన గనులు తదితర సమస్యల పరిష్కారానికి, హక్కుల సాధనకు, సింగరేణి వ్యాప్తంగా యూనియన్ ను బలోపేతం చేసేందుకే కాంగ్రెస్ పార్టీ, ఐఎన్టీయూసీ యూనియన్ ఆ దిశగా



కసరత్తు ప్రారంభించిందని తెలిపారు. ఎన్నికల్లో కార్మికులకు ఇచ్చిన హామీల అమలకు కాంగ్రెస్ పార్టీ, ఐఎన్టీయూసీ యూనియన్ కట్టుబడి ఉన్నాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కేంద్ర కమిటీ చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి రాంశెట్టి నరేందర్, ఏరియా ఉపాధ్యక్షుడు దేవి భూమయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పుల్లూరి లక్ష్మణ్, యూనియన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీలు నడిచేదేట్ల

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 27గ్రామ పంచాయితీలు నిధుల సమస్య తో కొట్టుమిట్టాడుతున్నాయి. ముఖ్యంగా చిన్న గ్రామ పంచాయితీల ఆర్థిక పరిస్థితి అధ్వానంగా ఉంది. చెత్తను సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించేందుకు ట్రాక్టర్ల లో డీజిల్ పోయటానికి కూడా డబ్బులేని పరిస్థితి. పంచాయతీ భవనాల, నల్లాల బావులు బోరు మోటార్లకు కరంట్ బిల్లులు కట్టడానికి కూడా నిదుళ్లెవని గ్రామ పంచాయితీల ప్రత్యేక ఆదికారులు, కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెండేళ్లుగా ఆర్థిక సంఘం నిధులు సక్రమంగా పంపిణి చేయకపోవటం తో గ్రామ పంచాయతీ లో తీవ్ర ఇబ్బందికర పరిస్థితులు నెలకొన్నాయ్. ఇంతకుముందు వచ్చిన నిధులు కూడ జనాభా ప్రాతిపాదికన పంచాయితీలకు రాకపోవడం, ఇతర ఆదాయ వనరులు లేక పోవడంతో గ్రామాల్లో కనీస సమస్యలను కూడా పరిష్కరించే పరిస్థితి లేకుండా పోయిందని సంబంధిత అధికారులు చెబుతున్నారు.

### పాలక వర్గం ఎన్నికల తరువాతే నిధులు

పంచాయితీలకు సక్రమంగా నిధులు విడుదల చేయకపోయినా పాలక వర్గాలు ఉన్నప్పుడు సర్పంచ్ లు ఏదో విధంగా డబ్బులు సర్దుబాటు చేసి పనులు ఆగకుండా చూసేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. సర్పంచ్ ల పదవి కాలం పూర్తి కావడంతో ఈ ఏడాది ఫిబ్రవరి 2 నుండి పంచాయతీ ల్లో ప్రత్యేక పాలనా ప్రారంభమైయింది. కొన్ని చోట్ల ప్రత్యేకాధికారులు, కార్యదర్శులు పనులు నిలిచిపోకుండా ఉండేందుకు డబ్బులు సర్దుబాటు చేసినప్పటికి, నెలల తరబడి పంచాయితీలను ఎలా నిర్వహించాలన్న దానిపై వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం నుండి రావాల్సిన 15 వ ఆర్థిక సంఘ%శీ% నిధులు ప్రత్యేకాధికారుల పాలన లో రావని, మళ్ళీ పంచాయితీ పాలకవర్గాలను ఎన్నుకున్న తర్వాతే కేంద్ర నిధులు విడుదలయ్యే అవకాశం ఉంది. గతం లో ఎస్ ఎఫ్ సి నిధులు రాకున్నా కేంద్రం ఇచ్చే నిధుల ద్వారా పాలక వర్గాలు గ్రామపంచాయితీలను నెట్టుకు వచ్చాయి. ఇప్పుడు రాష్ట్రం, కేంద్రం నుంచి రావాల్సిన నిధులు ఏవి రాకపోవడంతో ఆదాయ వనరుల్లేని గ్రామాల పరిస్థితి దయానియంగా మారింది.

### వేతనాల కోసం కార్మికుల ఒత్తిడి

గ్రామ పంచాయతీల్లో నిధుల్లేక చాలా చోట్ల సిబ్బందికి వేతనాలు చెల్లించడం లేదు. ఫలితంగా కార్మికులు పనులు చేయడం లేదు. గత ప్రభుత్వం గ్రామ పంచాయితీల్లో ప్రతి 500 మంది జనాభాకు ఒక మల్టి పర్పస్ కార్మికుడిని నియమించే అవకాశం కల్పించింది.



వీరు విద్యుత్ లైట్లు, పారిశుధ్యం, మురికి కాల్వల్లో పూడిక తొలగింపు, చెత్త ట్రాక్టర్ నడిపించడం, మంచినీటి సరఫరా వంటి పనులు చేయాల్సి ఉంటుంది. వీరికి 3 నెలలు గా జీతాలు ఇవ్వడం లేదు. ఇక మేజర్ పంచాయితీల్లో అవసరమైనంత సంఖ్యలో పారిశుద్ధ సిబ్బంది లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పనులు నిలిచిపోకుండా ఉండేందుకు ప్రత్యేక కూలీలను నియమించుకుంటే వారికి డబ్బులు చెల్లించడం కష్టంగా ఉంటుందని, ఇప్పటికే బకాయి వేతనాల కోసం కార్మికులు తమపై ఒత్తిడి తెస్తున్నారని కార్యదర్శులు, ప్రత్యేకాధికారులు చెబుతున్నారు.



## రమాబాయి అంబేద్కర్ కు ఘన నివాళులు

మందమర్రి మే 27: వార్త మిర్రర్ ప్రతినిధి పట్టణంలో ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం ఆద్వర్యంలో సోమవారం రమాబాయి అంబేద్కర్ 88వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పట్టణంలోని బాబాసాహెబ్, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద రమాబాయి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సంఘం నాయకులు మాట్లాడుతూ, మాత రమాబాయి అంబేద్కర్ ఎన్నో త్యాగాలు చేశారని, అంబేద్కర్ కి ఎన్ని కష్టాలు ఉన్న, వారి వెనకాల ఉండి, వారి పిల్లలను సైతం దేశం కోసం, ప్రజల కోసం త్యాగం చేసిన గొప్ప మహిళ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు మొయ్య రాంబాబు, తుంగపిండి శంకర్, పాత వీరస్వామి నెరవట్ల శ్రీనివాస్, కొండిళ్ళ శ్రీనివాస్, సప్పిడి నరేష్, దాసరి ఎల్లారం, కాసీపేట పాల్గొన్నారు.



## బీరప్ప కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ర్యాకల శ్రీనివాస్

## ర్యాకల శ్రీనివాస్ ని సన్మానించి మెమొంటో అందజేసిన బీరప్ప ఆలయ కమిటీ

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి బొమ్మలరామారం మండల కేంద్రంలో బీరప్ప దేవాలయంలో జరిగిన, బీరప్ప కళ్యాణ మహోత్సవం లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన, బిఆర్ఎస్ జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్, బీరప్ప కళ్యాణ మహోత్సవానికి అతిథిగా విచ్చేసిన ర్యాకల శ్రీనివాస్ నీ ఘనంగా సన్మానించి మెమొంటోని అందజేసిన, బొమ్మలరామారం సింగిల్ విండో చైర్మన్ గుదేబాల నరసింహ, ఆలయ కమిటీ చైర్మన్ యాదవ సంఘం సభ్యులు రాసాల ప్రవీణ్ యాదవ్, ఈ కార్యక్రమంలో బొమ్మలరామారం గ్రామ ప్రజలు బీరప్ప దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



## విత్తనాల కొనుగోలు విషయంలో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి: రంగారెడ్డి జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ గీతారెడ్డి

శంకర్‌పల్లి: మే 27: (వార్త మిర్రర్): విత్తనాల కొనుగోలు విషయంలో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని రంగారెడ్డి జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ గీతారెడ్డి తెలిపారు. సోమవారం శంకర్‌పల్లి మండల కేంద్రంలోని మహాలింగాపురం గ్రామంలో రైతులకు విత్తనాలు కొనుగోలు విషయంలో అవగాహన కల్పించేందుకు రైతు సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆమె హాజరై మాట్లాడుతూ రైతులు విత్తనాలు కొనుగోలు చేసే ముందు విత్తన ప్యాకెట్లు లూజుగా ఉంటే తీసుకోకూడదని పూర్తి ప్యాకెట్టు ఉంటేనే కొనుగోలు చేయాలని తెలిపారు. లూజు విత్తనాలు కొనుగోలు చేస్తే నకిలీవిత్తనాలు వచ్చే ప్రమాదం ఉందని దీని ద్వారా రైతులు నష్టపోతారని తెలిపారు. ఒక వేళ విత్తనాలలో ఏదైనా నకిలీ విత్తనాలు వచ్చిన సమస్యలు వచ్చిన అధికారులకు తెలిపేందుకు రసీదు ఉండాలి. కాబట్టి రైతులు విత్తనాలు కానీ ఎరువులు కానీ కొనే ముందు ఏ దుకాణంలో కొంటారో ఆ దుకాణంలో కచ్చితంగా రసీదు తీసుకోవాలని తెలిపారు. ఎందుకంటే విత్తనాలలో ఏదైనా లోపం సంభవించిన రసీదు దానితోపాటు విత్తనం యొక్క కాళీ ప్యాకెట్ ను కూడా భద్రముగా దాచుకున్నట్లయితే సమస్య వచ్చినప్పుడు వాటి గురించి తెలుసుకోవడానికి సులువుగా ఉంటుందని తెలిపారు. విత్తనాలు ఎక్కడ పడితే అక్కడ కొనకుండా వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన దుకాణంలోనే కొనుగోలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల వ్యవసాయ సహాయక సంచాలకులు రమాదేవి, శంకర్‌పల్లి మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు, వ్యవసాయ విస్తరణ అధికారి రమ్య మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.




## చందిప్ప మరకత శివాలయానికి ఉచిత ఆటో సౌకర్యం కల్పించిన దేవాలయం కమిటీ

శంకర్‌పల్లి: మే 27: (వార్త మిర్రర్):శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివలింగ దేవాలయానికి భక్తులు ఉచితంగా ప్రయాణించడానికి దేవాలయ కమిటీ వారు సోమవారం ఆటోను ప్రారంభించారు. ప్రతి సోమవారం వందల సంఖ్యలలో భక్తులు చందిప్ప శివాలయానికి వస్తూ ఉంటారు. అందుకోసం భక్తుల సౌకర్యార్థం ఈ ఆటో ప్రారంభించామని ఆలయ కమిటీ చైర్మన్ సదానందం గౌడ్ తెలిపారు. దీంతో దేవాలయానికి వచ్చే భక్తులు శంకర్‌పల్లి నుండి ఈ ఉచిత ఆటోలో రాకపోకలు కొనసాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా దేవాలయ ప్రచార కమిటీ చైర్మన్ దయాకర్ రాజు, భక్తులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎన్నికలలో మిర్యాలగూడ డివిజన్ పరిధిలో 73.22 శాతం పోలింగ్





మిర్యాలగూడ, మే 27:-( వార్త మిర్రర్) నల్లగొండ, ఖమ్మం, వరంగల్ శాసనమండలి పట్టభద్రుల నియోజకవర్గం ఉప ఎన్నికలలో భాగంగా మిర్యాలగూడ రెవెన్యూ డివిజన్ పరిధిలోని మిర్యాలగూడ, నాగార్జునసాగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో సోమవారం జరిగిన ఎన్నికల్లో 73.22 శాతం పోలింగ్ జరిగింది. డివిజన్ఉదయం 8 గంటలకు పోలింగ్ ప్రారంభమైంది. మధ్యాహ్నం12 గంటలవరకు డివిజన్ పరిధిలోని 28 పోలింగ్ కేంద్రాలలో 24,320 మంది పట్టభద్ర ఓటర్లకు గాను 6,659 మంది ఓటు వేయగా 27.38 శాతం నమోదైంది. మధ్యాహ్నం 2 గంటల వరకు 11,393 మంది ఓటు వేయగా 46.86 శాతం నమోదు అయ్యింది. ఓటింగ్ ముగిసే సమయానికి 4 గంటల వరకు సుమారు మంది ఓటు వేయగా శాతం నమోదు అయ్యింది. డివిజన్ పరిధిలోని 24,320 మంది ఓటర్లలలో 11,652 మంది పురుషులు, 6,154 మంది మహిళలు మొత్తం 17,806 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు, 73.22శాతం పోలింగ్ నమోదైంది. పరిశీలించిన అదనపు కలెక్టర్ పూర్ణచంద్రరావు పోలింగ్ సరళిని నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్ టీ.పూర్ణచందర్ రావు పరిశీలించారు. స్థానిక బకాల్వాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 511, 512, 513 పోలింగ్ కేంద్రాలు, జిల్లా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాలలోని 509, 510 పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఆయన వెంట స్థానిక మిర్యాలగూడ, వేములపల్లి తహశీల్దార్లు ఎన్.హరిబాబు, శ్రీనివాస్ శర్మ, మున్సిపల్ కమిషనర్ ఎండీ.యూసుఫ్, ఎస్ఐలు మోహన్ బాబు, శీనునాయక్ ఉన్నారు.



## ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు వేసిన ప్రముఖులు



మిర్యాలగూడ, మే 27:-() నల్లగొండ, ఖమ్మం, వరంగల్ శాసనమండలి పట్టభద్రుల నియోజకవర్గం ఎన్నికల సందర్భంగా సోమవారం ప్రముఖులు తమ ఓటూ హక్కును వినియోగించుకున్నారు. జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ సీడీ. రవి కుమార్ స్థానిక బకాల్వడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రంలో, నాగార్జున డిగ్రీ కళాశాల శాల పోలింగ్ కేంద్రాలలో మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు, ఎన్బిఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ, సంగారెడ్డి జిల్లా కొండాపూర్ ఎంపీడీఓ గార్లపాటి జ్యోతి లక్ష్మిలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.



## పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే వేముల వీరేశం

చిట్యాల వార్తా మిర్రర్: చిట్యాల మండలం గుండ్రా%శీ%పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పంతంగి రంగరావు మాతృమూర్తి ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి దశదిన కర్మకు హాజరై చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



## ఆత్మీయ సమ్మేళనం

నల్గొండ వార్త మిర్రర్:2009-11 సంవత్సరానికి సంబంధించిన ఆల్ఫా కాలేజ్ విద్యార్థుల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం సోమవారం నాడు నిర్వహించడం జరిగింది వివిధ ప్రాంతాలలో వివిధ రంగాలలో స్థిరపడిన విద్యార్థులంతా తమ గత జ్ఞాపకాలను నెమరు వేసుకోవడం జరిగింది



## కుటుంబ సమేతంగా రాజన్న ను దర్శించుకొన్న ములుగు జిల్లా అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) డా.పి.శ్రీజ ఐఏఎస్

ములుగు, మే 27,వార్తమిర్రర్, స్వామి వారి దర్శనం అనంతరం నాగిరెడ్డి మండపం లో ఆలయ అర్చకులు శేషవస్త్రం మరియు లడ్డు ప్రసాదం అందజేసి వేదోక్త ఆశీర్వచనం చేశారు.



## అశ్వాపురం పోలింగ్ కేంద్రం లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో ఓటు హక్కు వినియోగించుకున్న డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య,

అశ్వాపురం, వార్త మిర్రర్, మే 27, ఎంపీటీసీల సంఘం మండల అధ్యక్షుడు కమటం నరేష్, మండల కో ఆప్షన్ సభ్యుడు ఎస్కే.ఖదీర్

## భారత తొలి ప్రధాని స్వర్గీయ జవహార్ లాల్ నెహ్రూ నివాళులు అర్పించిన ఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ మే 27 వార్త మిర్రర్ ::స్వతంత్ర భారతదేశ భవితకు పునాదులు వేసిన దార్శనికుడు,ప్రజాస్వామ్య ఆకాంక్షల సాధకుడు,పంచవర్ష ప్రణాళికల రూపశిల్పి అని ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు. సోమవారం నాడు భారత తొలి ప్రధాని స్వర్గీయ జవహార్ లాల్ నెహ్రూ వర్ధంతి సందర్భంగా దేవరకొండ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులోని తన నివాసంలో మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, వారి సేవలు కొనియాడిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.ఈ కార్యక్రమంలో వివిధ మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



## ఓటు హక్కు వినియోగించుకున్న మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

దేవరకొండ మే 27 వార్త మిర్రర్ :పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా నేడు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నంత పాఠశాలలోని బూత్ నెంబర్ 593లో ఓటు హక్కు వినియోగించుకున్న బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...... ప్రతి ఒక్కరు కూడా ఓటు హక్కు వినియోగించుకోవాలని, ఓటు హక్కు తమ బాధ్యతగా భావించి ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## మామిడి తోట దగ్ధం



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 27జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణానికి చెందిన దమ్ము మోహన్ రెడ్డి, ఆర్మూర్ శేఖర్ కు చెందిన మామిడి తోట ప్రమాదవశాత్తు దద్ధమైంది. ఈ సంఘటనలో సుమారు 25 మామిడి చెట్లు కాయల తో సహా అగ్నికి అహుతి అయినాయి. దీ%శీ%తో తీవ్ర నష్టం సంబవి%శీ%చిది అని అట్టి మామిడి రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.




## ఓటు హక్కు వినియోగించుకున్న దేవరకొండ శాసన సభ్యులు బాలు నాయక్

దేవరకొండ మే 27 వార్త మిర్రర్ :దేవరకొండ: పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా నేడు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నంత పాఠశాలలోని బూత్ నెంబర్ 592లో ఓటు హక్కు వినియోగించుకున్న దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటరు మహాశయులు ప్రతి ఒక్కరు కూడా ఓటు హక్కు వినియోగించుకోవాలని, ఓటు హక్కు తమ బాధ్యతగా భావించి ఓటు వేయాలని కోరారు.





## పుట్టిన రోజు వేడుకలలో పాల్గోన్న ఎమ్మెల్యే బాలు నాయక్

చందంపేట మే 27 వార్త మిర్రర్ :చందంపేట మండల కేంద్రంలో మండల కో ఆప్షన్ సభ్యులు ఎండీ సాధిక్ పుట్టిన రోజు సందర్భంగా దేవరకొండ శాసన సభ్యులు బాలు నాయక్ పుట్టిన రోజు వేడుకలలో పాల్గోన్నారు.సాధిక్ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని, శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధిక్ ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవాలని ఆయన వ్యాఖ్యానించారు. రాజకీయంగా ఉన్నత స్థాయిలో ఉండాలని ఆయన అన్నారు. మండలంలో పేదల పక్షాన నిలబడే నాయకుడని అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమం లో పీఏసీఎస్ చైర్మన్ జాలె నర్సింహారెడ్డి,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సిరాజ్ ఖాన్, ఎంపీపి నున్సావత్ పార్వతి చందునాయక్, జెడ్పీటీసీ సభ్యులు బుజ్జి లచ్చిరాం,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల వెంకటయ్య, మండల అధ్యక్షులు జరుపుల భధ్యా నాయక్,స్థానిక ఎంపీటీసీ సభ్యులు నోముల మల్లయ్య, పలువురు నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు..

## ఓటు హక్కును వినియోగించుకున్న జాతీయ ఉత్తమ సర్పంచ్ అవార్డు గ్రహీత మాజీ సర్పంచ్ శ్రీను నాయక్



దేవరకొండ మే 27 వార్త మిర్రర్ :వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో భాగంగా దేవరకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ బూత్ నందు దంపతులతో కలిసి తమ అమూల్యమైన ఓటు హక్కును విని యోగించు కున్న జాతీయ ఉత్తమ సర్పంచ్ అవార్డు గ్రహీత మాజీ సర్పంచ్ నేనావత్ శ్రీను నాయక్. అనంతరం వారు మాట్లాడుతూ దేవరకొండ ప్రాంత అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే బాలు నాయక్ ఆదేశానుసారం దేవరకొండ నియోజకవర్గం లోని పట్టభద్రులు విద్యావంతులు ఉద్యోగస్తులు అందరూ కూడా దూర ప్రాంతాల నుండి వచ్చి కూడా ఇక్కడ తమ ఓటు హక్కును వినియోగించుకోవడం చాలా సంతోషకరం పట్టభద్రులు ఎవరి నోట విన్నా గానీ మన వామపక్ష పార్టీలు బలపరిచిన అభ్యర్థి తీన్మార్ మల్లన్న పై సీరియల్ నెంబర్ 2 పై మొదటి ప్రాధాన్యత ఓటు వేశారని, ఒక ప్రశ్నించే గొంతుక శాసనమండలిలో వెళితే నిరుద్యోగుల సమస్యలపై తమ గళాన్ని విప్పి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పోరాడుతారని అటువంటి నాయకుడిని ఎన్నుకుంటే ఇక్కడి సమస్యలను పరిష్కరిస్తారని నమ్ముతూ పట్టభద్రులు అందరు ఏకధాటిగా ఆలోచించి తమ అమూల్యమైన ఓటుని వేశారని వారు తెలిపారు...తీన్మార్ మల్లన్న భారీ మెజార్టీతో గెలిచి శాసనమండలిలో అడుగు పెడుతున్నారని వారు కొనియాడారు.



## మాతృమూర్తి జయంతి సందర్భంగా వృద్ధులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ

దేవరకొండ మే 27 వార్త మిర్రర్ :దేవరకొండ నియోజక వర్గం డిండి మండలం గోనబోయినపల్లి గంగాపుత్ర సంఘం గ్రామ అధ్యక్షుడు కొప్పు బాలకృష్ణ మాతృమూర్తి సావిత్రి జయంతి సందర్భంగా దేవరకొండ పట్టణం లో కొప్పు బాలకృష్ణ వృద్ధులకు పండ్లు, బ్రెడ్ వారికి పంపిణి చేశారు. ప్రతీ జయంతీ రోజునా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపడతామని కొప్పు బాలకృష్ణ తెలిపారు...

## పట్టభద్రుల ఓటు హక్కు వినియోగించుకున్న : దబ్బటి శేఖర్



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మే 27వరంగల్ - ఖమ్మం -నల్గొండ పట్టభద్రుల ఉప ఎన్నికల జరుగుతున్న సందర్భంగా సమాచార హక్కు రక్షణ చట్టం -2005 యాదాద్రి భువనగిరి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దబ్బటి శేఖర్ చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 413 నెంబర్ పోలింగ్ బూత్ లో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా దబ్బటి శేఖర్ మాట్లాడుతూ పట్టభద్రుల ఉప ఎన్నికలు మొదటిసారిగా తన ఓటు హక్కును వినియోగించుకోవడం చాలా సంతోషంగా ఉందని గ్రాడ్యుయేట్ పూర్తి చేసిన ప్రతి ఒక్కరికి ఇది మంచి అవకాశం అని అన్నారు.



## ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు వేసిన యువకులు, వ్యాపారవేత్తలు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మే 27నల్లగొండ, ఖమ్మం, వరంగల్ శాసనమండలి పట్టభద్రుల నియోజకవర్గం ఎన్నికల సందర్భంగా సోమవారం ప్రముఖులు, వ్యాపారవేత్తలు, చౌటుప్పల్ పరిధి చిన్న కొండూరు రోడ్డులో జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల లో చౌటుప్పల్ మున్సిపాలిటీ లింగారెడ్డిగూడెం ఒకటో వార్డు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తూర్పునూరి మల్లేష్ గౌడ్, ఆరుట్ల లింగస్వామి, ఢిల్లీ శంకర్ రెడ్డి, సాయి, భగత్,తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

# పొరపాట్లకు తావులేకుండా పారదర్శకంగా ఓట్ల లెక్కింపు ప్రక్రియ

### శిక్షణ సదస్సులో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.ఎ. మల్లికార్జున



విశాఖపట్టణం, వార్త మిర్రర్ : పొరపాట్లకు తావులేకుండా అత్యంత పారదర్శకంగా ఓట్ల లెక్కింపు ప్రక్రియను నిర్వహించాలని, అధికారులందరూ సమాయత్తంగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.ఎ. మల్లికార్జున పేర్కొన్నారు. లెక్కింపు ప్రక్రియలో పాల్గొనే అధికారులు, సిబ్బంది ప్రతి అంశంపైనా క్షుణ్ణమైన అవగాహన కలిగి ఉండాలని, సందేహాలుంటే శిక్షణ సమయంలోనే నివృత్తి చేసుకోవాలని సూచించారు. జూన్ 04వ తేదీన జరిగే సార్వత్రిక ఎన్నికలకు సంబంధించిన ఓట్ల లెక్కింపు ప్రక్రియపై స్థానిక చిల్డ్రన్ ఎరీనాలో సోమవారం ఉదయం నిర్వహించిన ఒక్క రోజు శిక్షణ సదస్సులో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. పలు అంశాలపై సూచనలు చేశారు. ఓట్ల లెక్కింపు విధానంలో అనుసరించాల్సిన విధివిధానాలపై మార్గనిర్దేశం చేశారు.కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.ఎ. మల్లికార్జున అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. జిల్లాలో పోలింగ్ ప్రక్రియను అందరూ చాలా సమర్ధవంతంగా నిర్వహించారని, దాని ఫలితంగా జిల్లాలో గతం కంటే ఎక్కువగా పోలింగ్ శాతం నమోదయ్యిందని, ప్రతి ఒక్కరికీ ఈ వేదిక నుంచి అభినందనలు తెలుపుతున్నానని కలెక్టర్ ముందుగా పేర్కొన్నారు. అదే చొరవను కౌంటింగ్ ప్రక్రియలో కూడా చూపించి విజయవంతంగా విధులు నిర్వర్తించాలని హితవు పలికారు. శిక్షణ దశలో అన్ని అంశాలపై పట్టు సాధించాలని, సందేహాలుంటే నివృత్తి చేసుకోవాలని సూచించారు. రాజకీయ పార్టీల అభ్యర్థులు, ఏజెంట్లకు లెక్కింపు ప్రక్రియ గురించి, ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం అక్కడ అనుసరించే విధానాలు, సంప్రదాయాల గురించి సూక్ష్మంగా వివరించాలని చెప్పారు. ఎలాంటి ఘర్షణ వాతావారణం చోటు చేసుకోకుండా ఆర్వోలు అప్రమత్తంగా ఉండాలని, సమయ స్ఫూర్తితో వ్యవహరించి పరిస్థితిని చక్కదిద్దాలని సూచించారు. కౌంటింగ్ ప్రక్రియ అంతా పూర్తి పారదర్శక విధానంలో, పూర్తి స్థాయి పర్యవేక్షణలో జరుగుతుందని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి అంశమూ వీడియో రికార్డింగ్ జరుగుతుందని, అలాగే సీసీ కెమెరాలు కూడా ఉంటాయని స్పష్టం చేశారు. ఈవీఎంలలో నిక్షిప్తమైన ఓట్ల లెక్కింపు సమయంలో బెల్ ఇంజనీర్లు అందుబాటులో ఉంటారని, ఏమైనా అనుకోని విధంగా సాంకేతిక సమస్యలు వస్తే కంగారు పడొద్దని వారి సహాయం తీసుకోవాలని సూచించారు. పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు సమయంలో సంయమనం పాటించాలని, అత్యంత జాగ్రత్తగా ఉండాలని చిన్నపాటి తప్పిదాలు కూడా జరగకుండా అప్రమత్తంగా ఉంటూ ప్రక్రియను నిర్వహించాలన్నారు. 17సీ పార్ట్-1, 17సీ పార్ట్-2లో నిక్షిప్తమైన వివరాలను బేరీజు వేసుకోవాలన్నారు. మొబైల్ ఫోన్లను తీసుకురావడానికి వీలు లేదని ఈ సందర్భంగా కలెక్టర్ స్పష్టం చేశారు సదస్సులో భాగంగా జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్ పలు అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులకు అవగాహన కల్పించారు. ఈవీఎం, పోస్టల్ బ్యాలెట్, సర్వీస్ ఓట్ల లెక్కింపులో అనుసరించాల్సిన విధానాలపై, పద్ధతులపై క్షుణ్ణంగా వివరించారు. కౌంటింగ్ హాలు నమూనా, అధికారుల బాధ్యతలు తదితర అంశాలను విడమరిచి చెప్పారు. నివేదికలు తయారీలో, ఫలితాల వెల్లడిలో అనుసరించాల్సిన పద్ధతులపై వివరించారు. ఈ క్రమంలో అధికారుల లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ మాట్లాడుతూ లెక్కింపు సమయంలో తలెత్తే సమస్యలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు.వివిధ అసెంబ్లీ నియోజకవర్గాల ఆర్వోలు, ఏఆర్వోలు, కౌంటింగ్ సూపర్ వైజర్లు, అసిస్టెంట్ సూపర్ వైజర్లు, ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న దే విజయం

### - సిపిఎం చౌటుప్పల్ మున్సిపల్ సహాయ కార్యదర్శి దండ అరుణ్ కుమార్



వార్తా మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మే 27గత పది సంవత్సరాల కాలంగా నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన వాగ్దానాలు అమలు కోసం, ప్రశ్నించే గొంతుకగా రాజీ పడకుండా, కేసులకు సైతం భయపడకుండా జైళ్ళ పాలై ప్రజా గొంతుకగా నిలిచిన తీన్మార్ మల్లన్నకే పట్టాభద్రులు పట్టం కడతారని తీన్మార్ మల్లన్ననే విజయం సాధించి తీరుతారని చౌటుప్పల్ మున్సిపల్ సిపిఎం సహాయ కార్యదర్శి దండ అరుణ్ కుమార్ ధీమా వ్యక్తం చేశారు. సోమవారం నల్లగొండ, ఖమ్మం, వరంగల్ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఓటు హక్కును వినియోగించుకున్న దండ అరుణ్ కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ..తీన్మార్ మల్లన్న ఎమ్మెల్సీగా విజయం సాధిస్తే ప్రజల పక్షాన ముఖ్యంగా యువతరం పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం తాపత్రయ పడే వ్యక్తి అన్నారు. ముఖ్యంగా తీన్మార్ మల్లన్న శాసనమండలిలో ఉంటే ప్రధానంగా నిరుద్యోగ సమస్యపై తన గళం విప్పుతాడని అట్టడుగు వర్గాల ప్రజల కోసం, ముఖ్యంగా రైతాంగం వ్యవసాయ కూలీలు, మహిళలు, యువజన సమస్యల పైన ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధి లాగా ఉండే అవకాశం ఉంటుందని అన్నారు. అధికార పార్టీ తరఫున నిలబడుతున్నందున ప్రభుత్వ నేతలతో మాట్లాడి ఆయా ప్రాంత సమస్యల పరిష్కారం కోసం కృషి చేసే అవకాశం ఉంటుందనే ఉద్దేశంతోనే వామపక్షాలు తీన్మార్ మల్లన్న ను బలపరిచాయని కచ్చితంగా తీన్మార్ మల్లన్నను విజయం వరిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. వారితోపాటు సిపిఎం నాయకులు బోదాసు వెంకటేశం, పల్లె మధు కృష్ణ, తడక మోహన్, ఎండి ఖయ్యూం తదితరులు ఉన్నారు.





## త్రీస్టార్ వాకింగ్ క్లబ్ మాజీ కార్యదర్శి మూర్తి పట్నాయక్-నిర్మల దంపతులకు సన్మానం

విశాఖపట్నం వార్త మిర్రర్ కంచరపాలెం ఇండస్ట్రియల్ ఎస్టేట్ త్రీస్టార్ వాకింగ్ క్లబ్ మాజీ కార్యదర్శి పి.ఎన్.మూర్తి పట్నాయక్, ఆయన సతీమణి నిర్మల దంపతులకు వారి వివాహ వార్షికోత్సవం సందర్భంగా క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న క్లబ్ ప్రస్తుత అధ్యక్షుడు రాంబాబు మాట్లాడుతూ తమ వాకింగ్ క్లబ్ ఆవిర్భావం నుంచి క్లబ్ అభివృద్ధికి పి.ఎన్.మూర్తి పట్నాయక్ చేసిన సేవలను కొనియాడారు. నార్త్ నియోజక వర్గ వైసిపి నాయకుడు గర్భాం హరిపట్నాయక్ మాట్లాడుతూ మూర్తి పట్నాయక్ యువకుని వలె ఉత్సాహంగా ఉంటూ పలు కార్యక్రమాలు చేస్తుంటా రన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ మాజీ అధ్యక్షుడు కె.నూకరాజు, ప్రస్తుత కార్యదర్శి బలరాం, శిష్టకరణ సేవా సంఘం నాయకులు బాలివాడ హరిబాబు పట్నాయక్, జె.ఉమామహేశ్వరరావు పట్నాయక్, మాజీ ఎమ్మార్వో శివాజీ పట్నాయక్ తదితరులు హాజరై మూర్తి పట్నాయక్ దంపతులను ఘనంగా సన్మానించారు.

## ఆంధ్రవిశ్వవిద్యాలయం ఏర్పాటుకు ఆధ్యులు సర్ ఎ.పి. పాత్రో

### (నేడు వర్ధంతి సందర్భంగా)



విశాఖపట్నం వార్త మిర్రర్ ఉమ్మడి మద్రాస్ రాష్ట్రానికి విద్యా శాఖ మంత్రిగా, ఆంధ్ర విశ్వవిద్యాలయం స్థాపనలో క్రీయాశీలక వ్యక్తిగా ఖ్యాతిగాంచిన సర్ అన్నెపు పరుశరాం దాస్ పాత్రో... శ్రీకాకుళంను కలుపుకొని ఉన్న నాటి గంజాం జిల్లాలోని బరంపురం దరి లంగిపల్లెలో 1875/1876లో జన్మించారు. ఆ రోజుల్లో బిఎ, బిఎల్ పూర్తిచేసి న్యాయవాదిగా కొనసాగిన ఎపి పాత్రో, 1920లో జస్టిస్ పార్టీ తరుపున టెక్కలి నుంచి శాసనసభకు ఎన్నికై 1921 జులై 11 నుంచి 1926 డిసెంబరు 3వ తేదీ వరకూ రాజా పానుగల్ ప్రభుత్వంలో విద్యాశాఖ మంత్రిత్వశాఖతో పాటు ప్రజాపనులు శాఖను కూడా పర్యవేక్షించారు. రూరల్ ఎకనామిక్స్, స్టడీస్ ఇన్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ వంటి గ్రంథాలను రచించిన పాత్రో, 1936లో ఒడిస్సా రాష్ట్రం ఏర్పడటంతో తన రాజకీయ జీవన పయనాన్ని ఆంధ్ర ప్రాంతం నుంచి ఒడిస్సాకు మార్చుకున్నారు. ఆ రాష్ట్ర శాసనసభకు రెండు పర్యాయాలు ఎన్నికయి ఒకసారి స్పీకర్ గా కూడా కొద్ది కాలం వ్యవహరించారు. రావుబహుదూర్, సర్, వైట్ కమాండర్ ఆఫ్ ద ఇండియన్ ఎంపైర్ తదితర బిరుదులను బ్రిటీష్ పాలకుల నుంచి అందుకున్న పరుశరాం దాస్ పాత్రో... దక్షిణభారత దేశ లిబరల్ ఫెడరేషన్ కు అధ్యక్షునిగా, మద్రాస్ సైమన్ రిఫార్మ్ కమిటీ చైర్మన్ గా సేవలందించారు. డా. బిఆర్ అంబేద్కర్, పెరియార్ రామస్వామి, మహ్మద్ అలీ జిన్నా వంటి జాతీయనేతలతో ఎంతో సన్నిహితం కలిగి, ఈ ప్రాంత ఖ్యాతిని పెంచారు. జమీందారీ కుటుంబానికి చెందిన పాత్రో రాజకీయాల్లోనూ ఆ హుందాతనాన్ని కొనసాగించారు. కోటబొమ్మాళి మండలం జర్జంగికు చెందిన హనుమంతు సత్యన్నారాయణ దొర(నరసన్నపేట తొలి శాసనసభ్యులు-1952) కుటంబం, పాత్రోకు ముఖ్య అనుచరులుగా ఉండేవారు. ఏపి పాత్రో, 1946 మే 27వ తేదీన తుది శ్వాస విడిచారు. విద్యారంగానికి ఎ.పి. పాత్రో చేసిన సేవలకు గుర్తుగా 2005 మార్చి 25వ తేదీన ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఆయన విగ్రహాన్ని స్థాపించగా, శ్రీకాకుళంలోని అప్పటి ఏయూ పీజీకేంద్రం (ఇప్పటి డా.బిఆర్ అంబేద్కర్ యూనివర్శిటీ)లో ఒక భవనానికి ఆయన పేరు పెట్టి ఆ మహానీయునికి నివాళిలు అర్పించారు.

# ఎఫ్‌డీలపై వడ్డీ రేట్ల సవరణ ఆ బ్యాంకు ఖాతాదారులకు ఇక పండగే



స్థిర ఆదాయం ఇచ్చే ఎఫ్‌డీల్లో పెట్టుబడి పెడితే తమ సొమ్ము భద్రంగా ఉంటుందని ఇక్కడ ప్రజల నమ్మకం. ఈ నమకాన్ని నిలబెట్టుకుంటూ భారతదేశంలో అన్ని ఎఫ్‌డీలపై ప్రత్యేక వడ్డీలను అందిస్తూ వినియోగదారులను ఆకట్టుకోవడానికి ప్రయత్నిస్తున్నాయి. ముఖ్యంగా కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభమయ్యాక కీలక వడ్డీ రేట్లను సవరించాయి. అలాగే సీనియర్ సిటిజన్లకు ప్రత్యేక వడ్డీను అందిస్తున్నాయి. మే నెలలో చాలా బ్యాంకులు తమ ఫిక్స్‌డ్ డిపాజిట్ వడ్డీ రేటును సవరించాయి.భారతదేశంలో నమ్మకమైన పెట్టుబడి సాధనంగా ఎఫ్‌డీలు బాగా ప్రాచుర్యం పొందాయి. స్థిర ఆదాయం ఇచ్చే ఎఫ్‌డీల్లో పెట్టుబడి పెడితే తమ సొమ్ము భద్రంగా ఉంటుందని ఇక్కడ ప్రజల నమ్మకం. ఈ నమకాన్ని నిలబెట్టుకుంటూ భారతదేశంలో అన్ని ఎఫ్‌డీలపై ప్రత్యేక వడ్డీలను అందిస్తూ వినియోగదారులను ఆకట్టుకోవడానికి ప్రయత్నిస్తున్నాయి. ముఖ్యంగా కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభమయ్యాక కీలక వడ్డీ రేట్లను సవరించాయి. అలాగే సీనియర్ సిటిజన్లకు ప్రత్యేక వడ్డీను అందిస్తున్నాయి. మే నెలలో చాలా బ్యాంకులు తమ ఫిక్స్‌డ్ డిపాజిట్ వడ్డీ రేటును సవరించాయి. ఎస్‌బీఐ, డీసీబీ బ్యాంక్, ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్, ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్, ఆర్‌బీఎల్ బ్యాంకులు వినియోగదారులను ఆకట్టుకునేందుకు వడ్డీ రేట్లను సవరించాయి. కాబట్టి ఈ బ్యాంకుల్లో తాజా సవరణ తర్వాత ఎఫ్‌డీలపై ఎంత స్థాయిలో వడ్డీను సవరించాయో? ఓ సారి తెలుసుకుందాం.డీసీబీ బ్యాంక్‌డీసీబీ బ్యాంక్ తన ఫిక్స్‌డ్ డిపాజిట్ వడ్డీ రేట్లను (రూ. 2 కోట్ల కంటే తక్కువ మొత్తాలకు) సవరించింది . డీసీబీ బ్యాంక్ వెబ్‌సైట్ ప్రకారం కొత్త రేట్లు మే 22, 2024 నుంచి అమల్లోకి వచ్చాయి. 19 నెలల నుంచి 20 నెలల కాలవ్యవధిలో రివిజన్ తర్వాత సాధారణ కస్టమర్లకు 8 శాతం, సీనియర్ సిటిజన్లకు 8.55 శాతం అత్యధిక ఎఫ్‌డీ వడ్డీ రేటును బ్యాంక్ అందిస్తోంది. అత్యధిక పొదుపు ఖాతా వడ్డీ రేటు 8 శాతం వరకు అందించబడుతుంది. ఈ పెద్ద బ్యాంక్ ఇప్పుడు పొదుపు ఖాతాపై 8 శాతం వరకు, ఫిక్స్‌డ్ డిపాజిట్లపై 8.55 శాతం వరకు వడ్డీ రేటును అందిస్తుంది.ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ ఎఫ్‌డీ వడ్డీ రేట్లుఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ రూ. 2 కోట్ల కంటే తక్కువ మొత్తాలపై ఫిక్స్‌డ్ డిపాజిట్ వడ్డీ రేట్లను సవరించింది. కొత్త ఎఫ్‌డీ వడ్డీ రేట్లు మే 15, 2024 నుంచి అమల్లోకి వస్తాయి. మార్పు తరువాత బ్యాంక్ ప్రస్తుతం సాధారణ పౌరులకు ఏడు రోజుల నుంచి 10 సంవత్సరాలలో మెచ్యూర్ అయ్యే డిపాజిట్లపై 3 శాతం నుంచి 7.90 శాతం వరకు వడ్డీ రేట్లను అందిస్తోంది. సీనియర్ సిటిజన్‌ల కోసం పైన పేర్కొన్న రేటు కంటే బ్యాంక్ 0.50 శాతం పీఏ అదనపు స్ప్రెడ్‌ను అందిస్తుంది. వడ్డీ రేటు 3.50 శాతం నుంచి 8.40 శాతం వరకు ఉంటుంది. 500 రోజుల కాలవ్యవధిపై అత్యధిక వడ్డీ రేటు 8 శాతం, 8.40 శాతం వడ్డీ అందిస్తారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రిటైల్ డిపాజిట్లు (రూ. 2 కోట్ల వరకు),


# మాల్దీవులు.. తటస్థ వైఖరి



**మాల్ది వుల కొత్త అధ్యక్షునిగా ఎన్నికైన మహమ్మద్ మయిజ్జు తమ దేశం చైనా, భారత్‌లతో సమాన దూ రాన్ని పాటించాలని అనుకుంటున్నదని స్పష్టం చేశారు. తాను అధికారంలోకి వచ్చిన తర్వాత తమ దేశంలో భారత సైనికులను వెనక్కి పంపివేస్తానని కొద్దిరోజుల క్రితం ప్రకటించారు. దీంతో ఆయన చైనాకి దగ్గర కావడం కోసమే ఈ ప్రకటన చేసి ఉంటారన్న విశ్లేషణలు వచ్చాయి. ఆసియాలో అతి పెద్ద దేశాలైన చైనా, భారత్‌ల మధ్య వివాదాలను దృష్టిలో పెట్టుకుని ఆయన తమది చిన్న దేశమనీ, పొరుగువారితో శత్రుత్వాన్ని పెట్టుకోలేమని ఇప్పుడు స్పష్టం చేశారు.**

దౌత్యరంగంలో తలపండిన వ్యక్తిగా ఆయన ఈ మాట అన్నారేమోననిపిస్తోంది. ప్రపంచంలో ఏప్రాంతంలో చూసినా పెద్ద దేశాల మధ్య ఘర్షణలో చిన్నదేశాలు నలిగి పోతున్నాయి. ఆయుధాలు, చమురు సరఫరాల పేరిట చిన్న దేశాలను లొంగ దీసుకోవాలని పెద్దదేశాలు ప్రయ త్నిస్తున్నాయి. భారత్ అలాంటిది కాదని తెలుసున్నా, తమ దేశం తటస్థ వైఖరిని అనుసరిస్తుందని చాటడానికి భారత సైనికులను పంపివేస్తామన్న ప్రకటన చేశారు. ఆ ప్రకటనతో మాల్ది వులు చైనా పంచన చేరబోతోందన్న కథనాలు వెలువడ్డాయి. పైగా, ఆసియాలో చిన్న దేశాలను ఏదో ప్రయోజనాలను ఆశపెట్టి తన వైపు తిప్పుకోవడానికి చైనా ప్రయత్నిస్తోంది. ఇందుకు ఉదాహరణలుగా శ్రీలంక, నేపాల్, భూటాన్‌లకు గాలం వేయడానికి చైనా చేస్తున్న ప్రయత్నాలను గురించి చెప్పవచ్చు. తమ దేశం నుంచి భారత్ దళాలను పంపి వేసి చైనీస్ దళాలను ఆయన అనుమతిస్తారన్న కథనాలు కూడా వచ్చాయి. ఈ నేపథ్యంలో భారత్‌తో శత్రుత్వం ఏర్పడుతుందేమోన్న బెదురు ఆయనలో కలిగి ఉండవచ్చు. అది సహజం కూడా. భారత్ నుంచి మాల్ది%ఎ%వులు అనేక ప్రయోజనాలను పొందుతోంది. మధ్య ఆసియా నుంచి తూర్పు ఆసియాకు వెళ్ళే కీలక మైన సముద్ర మార్గం మాల్దిదవులకు సమీపంలోనే ఉంది. భారత్ సహకారంతో ఏర్పాటు చేసిన రాడార్ స్టేషన్లు, నిఘా విమాన వ్యవస్థలు మాల్దివులకు ఎంతో ఉపయోగపడుతున్నాయి. ఒక్క మాటలో చెప్పాలంటే, మాల్ది వులకు చైనా నుంచి కన్నా భారత్ నుంచే ఎక్కువ సాయం అందుతోంది. ఇందులో సాంకేతికమైన సా యం చాలా విలువైనది. ఆ విషయం మహ్మాద్ మయిజ్జు కి తెలుసు. అందుకే, భారత్ తమను దూరంగా పెడుతుందేమోనన్న వెరపుతో ఈ తాజా ప్రకటన చేసి ఉంటారు. అంతేకాక, చైనా మిత్ర దేశంగా ముద్ర వేయించుకోవడానికి ఇష్టపడదు. ప్రస్తుతపరిస్థితుల్లో చైనాకు దూరంగా ఉండటమే మంచిదన్న అభిప్రాయం ఆసియా దేశాల్లో స్థిరపడుతోంది. మాల్ది-వుల్లో భారత సిబ్బంది ప్రస్తుతం 75 మంది వరకూ విధులను నిర్వహిస్తున్నారు. మాల్ది వులకు మాత్రమే కాకుండా, చిన్న దేశాలన్నింటికీ భారత్ మౌలిక సదుపాయాల కల్పనలో తోడ్పడుతోంది. ఆధునిక కాలంలో మౌలిక సదుపాయాల ప్రాధాన్యం బాగా పెరిగింది. ముఖ్యంగా, రేవులు, రహదారుల నిర్మాణాలలో భారత్ సహాయ, సహకారాలను చిన్నదేశాలు ఆశిస్తున్నాయి. చిన్నదేశాల అవసరాలు, ఆకాంక్షలను కనిపెట్టి వాటికి గోరంత సాయం అందించి కొండంత ప్రతిఫలాన్ని పొందాలని చైనా చూస్తోంది. ఈ విషయం తెలియకనే శ్రీలంక చైనా ఉచ్చులో పడింది. దాని నుంచి బయట పడటానికి ఇప్పుడు నానా తంటాలు పడుతోంది. శ్రీలంక మాజీ అధ్యక్షుడు రాజ పక్స నిర్వాకం వల్ల చైనా వలలో పడింది. దాని నుంచి బయటపడేందుకు ప్రస్తుత అధ్యక్షుడు రణిల్ విక్రమ సింఘే్ న తీవ్రంగా కృషి చేస్తున్నారు. అలాగే, నేపాల్‌లో పూర్వపు ప్రధాని కేపీ శర్మ ఓలి ప్రదర్శించిన అత్యుత్సాహంవల్ల చైనాకి బాగా దగ్గరయ్యింది. ప్రస్తుత ప్రధాని పుష్పకమల్ అలియాస్ ప్రచండ తమ దేశం తటస్థ దేశమనిపించుకోవడానికి నానా తంటాలు పడు తున్నారు. ఇటీవల భూటాన్‌ని కూడా వలలో వేసుకోవ డానికి చైనా ప్రయత్నాలను ప్రారంభిం చింది. భారత్‌తో సన్నిహితంగా ఉన్న ఈ దేశాల న్నింటినీ తన వలలో వేసుకోవడానికి చైనా తీవ్ర యత్నాలు సాగిస్తోంది. ఈ నేపథ్యంలో మాల్దివుల కొత్త అధ్యక్షుడు మహ్మాద్ మయిజ్జుని మచ్చిక చేసుకునేందుకు ప్రయత్నిస్తోంది. ఈ విషయాన్ని గ్రహించడం వల్లనే ఆయన తమ దేశానికి భారత్, చైనాలు సమానమేనన్న ప్రకటన చేయాల్సి వచ్చింది. ఆగ్నేయాసియా దేశాలతోనూ, జపాన్‌తోనూ ఉన్న సాన్నిహిత్యం దృష్ట్యా భారత్ పలుకుబడి పెరిగింది. చనాకి వ్యతిరేకంగా ఏర్పడిన క్వాడ్ కూటమి వల్ల కూడా భారత్‌పై ఆధారపడే దేశాల సంఖ్య పెరిగింది. ఇవన్నీ దృష్టిలో ఉంచుకునే మహ్మాద్ మయిజ్జు భారత్‌కి ఆగ్రహం కలిగించరాదని తాజా ఇంటర్వ్యూలో ఈ ప్రకటన చేసి ఉంటారు.

# చైనాలో పెట్టుబడులు తిరోగమనం



**చైనాలో కరోనా వ్యాప్తి కారణంగా పలు విదేశీ కంపెనీ లు ఇతర దేశాలకు తరలిపోయాయి. ఇప్పుడు ద్రవ్యోల్బ ణం కారణంగా ప్రతిష్టాత్మకమైన కంపెనీలు బిచాణా సర్దేసుకుంటున్నాయి. అంతేకాక, చైనాలో విదేశీ పెట్టు బడిదారులకు వడ్డీ రేట్లు బాగా తక్కువగా ఉండటం ప్రధాన కారణం. వడ్డీ రేట్లు మాత్రమే కాకుండా, అమెరి కా, చైనాల మధ్య సంబంధాల్లో అనిశ్చిత స్థితి మరో కారణం. చైనా సెంట్రల్ బ్యాంకు తమ దేశ ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దేందుకు వడ్డీరేట్లను తగ్గించవచ్చని హ్యాంగ్‌సంగ్ బ్యాంకుకి చెందిన ప్రధాన ఆర్థిక వేత్త డాన్ వాంగ్ తెలిపా రు. ఫలితంగా చైనా కరెన్సీ యువాన్‌పై మరింత ఒత్తిడి పెరగవచ్చని నిపుణులు పేర్కొంటున్నారు. ఆర్థిక రంగం లో సెంటిమెంట్లు బలపడితే పరిస్థితి మెరుగు పడవచ్చ నీ, లేని పక్షంలో సెంట్రల్ బ్యాంకు కఠినమైన నిర్ణయం తీసుకోక తప్పదని డాన్‌వాంగ్ అన్నారు. చైనా నుంచి విదేశీ కంపెనీలు తరలి వెళ్ళిపోవడానికి మరో కారణం కూడా ఉంది. చైనా కంపెనీలకు హాంకాంగ్‌లోని సంస్థల తో వాణిజ్య సంబంధాలు ఎక్కువ. హాంకాంగ్‌తో చైనా ప్రభుత్వం సంబంధాలు మెరుగుగా లేకపోవడంవల్ల చైనాలోని విదేశీ కంపెనీలు ఇబ్బందులకు గురి అవుతు న్నాయి. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు బైడెన్, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌ల మధ్య జరుగనున్న చర్చలు ఒకవైపు ఆశలను చిగురింపజేస్తున్నా, మరో వైపు ఆ చర్చలపై ఎక్కువ ఆశలు పెట్టుకోనవసరం లేదని నిపుణు లు స్పష్టం చేస్తున్నారు.**

ఇరుదేశాల మధ్య దౌత్య సంబం ధాలు మెరుగు పడితేనే ఆర్థిక అంశాలపై ఇరుదేశాల నాయకులు దృష్టి పెట్టే అవకాశం ఉందనీ, దౌత్య సంబం ధాలు మెరుగు పడే అవకాశాలు కనిపించడం లేదని వారు స్పష్టంచేస్తున్నారు. చైనా నుంచి అమెరికన్ కంపెనీ ల పెట్టుబడుల ఉపసంహరణకు కేవలం దౌత్య సంబం ధాలు సవ్యంగా లేకపోవడమే కారణం కాదనీ, అది కూడా ఒక కారణం కావచ్చనీ, అదే ప్రధాన కారణం కాదని నిపుణులు పేర్కొంటున్నారు. తమ పెట్టుబడులకు ఆశించిన ప్రతిఫలం దక్కడంతో కొన్ని కంపెనీలు వెనక్కి వెళ్ళిపోతున్నాయని వారు అన్నారు. అయితే, ఉక్రెయిన్ యుద్ధంలో చైనా రష్యాకు బహిరంగంగా మద్దతు ఇవ్వ డంవల్ల సంబంధాలు చాలా వరకూ దెబ్బతి న్నాయనీ, అలాగే, ప్రస్తుతం ఇజ్రాయెల్-హమాస్‌ల మధ్య జరుగు తున్న యుద్ధం ప్రభావంవల్ల చాలా కంపెనీలు స్వదేశా లకు వెళ్ళిపోవాలన్న ఆలోచనలో పడ్డాయని చెబుతు న్నారు. కెనడాకి చెందిన ఫిరాన్ టెక్నాలజీస్ గ్రూపు గడిచిన దశాబ్దంలో 7.2 మిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టింది. ఇప్పుడు ఆ కంపెనీ వెనక్కి వెళ్ళిపోవాలను కుంటోంది. అయితే, పూర్తిగా ఖాళీ చేసి వెళ్ళిపోవడం లేదనీ, కొన్ని పెట్టుబడులు చైనాలోనే కొనసాగుతాయని ఆ కంపెనీ పేర్కొంటోంది. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ అనుసరిస్తున్న విధానాలు నచ్చక కొన్ని కంపెనీలు మొత్తంగా పెట్టుబడులను ఉపసంహరించుకుంటున్నా యి.

స్విస్‌కి చెందిన పారిశ్రామిక యంత్రాల తయారీ సంస్థ ఓర్లీంకన్ గత ఏడాది 277 మిలియన్ డాలర్ల పెట్టు బడులను ఉపసంహరించు కుంది. వడ్డీ రేట్లు తక్కువగా ఉండటమే ఇందుకు కారణమని ఆ సంస్థ ప్రతినిధి తెలిపారు. చైనా విదేశాంగ విధానంలో కొన్ని మార్పులు జరగాల్సిన అవసరం ఉందని ఆ సంస్థ ప్రతినిధి అన్నా రు. ఇతర దేశాల వాణిజ్య వ్యవహారాల్లో జోక్యం చేసుకో వడం చైనాలో విదేశీ పెట్టుబడులపై ప్రభావం చూపుతోం ది. చైనా ఆర్థికవ్యవస్థపై విదేశీ కంపెనీల పెట్టుబడుల ఉపసంహరణ ప్రభావం హెచ్చుగా ఉంటోంది. ముఖ్యం గా, గడిచిన సెప్టెంబర్‌తో అంతమైన త్రైమాసికంలో 11.8 బిలియన్ డాలర్ల పెట్టుబడులు వెనక్కి వెళ్ళిపోయా యి. ఇంత పెద్ద మొత్తంలో పెట్టుబడులు వెనక్కి వెళ్ళడం 1998 తర్వాత ఇదే ప్రథమమని అంటున్నారు. జిన్‌పింగ్ అనుసరిస్తున్న విధానాలే ఇందుకు కారణమన్న విమర్శ లు వస్తున్నాయి. జిన్‌పింగ్ విధానాలను విమర్శించిన రక్షణ మంత్రి సెర్గీ షోయిగో బర్తరఫ్ అయ్యారు. ఇంకా మరి కొంతమందిలో అసంతృప్తి ఉన్నా, పదవి పోతుం దేమోనన్న భయంతో వెనకాడుతున్నారు. జిన్‌పింగ్ నియంతృత్వ ధోరణులను అనుసరిస్తున్నారన్న అభిప్రా యాన్ని పలువురు ప్రైవేటు సంభాషణల్లో వ్యక్తం చేస్తు న్నారు.

హాంకాంగ్, తైవాన్‌ల విషయంలో జిన్‌పింగ్ అనుసరిస్తున్న విధానం చాలామందికి నచ్చడం లేదు. వాటివల్ల చైనా ఆర్థిక వ్యవస్థ మెరుగుపడుతోందనీ, వాటి పై దూకుడు పెంచడం సరైన విధానం కాదని చాలా మం ది అభిప్రాయపడుతున్నారు. మహామార్గం పేరిట చైనా పొరుగుదేశాల భౌగోళిక ప్రాంతాల్లో చొచ్చుకుని వెళ్ళ డం, శాశ్వత నిర్మాణాల కోసం బ్యాంకుల నుంచి రుణాలు తీసుకోవడం వంటి చర్యల ప్రభావం కూడా ఆర్థిక పరిస్థితిపై కనిపిస్తోందని పలువురు పేర్కొంటున్నారు. ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దడానికి చర్యలు తీసుకోవడానికి బదులు పొరుగు దేశాలతో, అస్మదీయ దేశాలతో ఘర్షణ లకు పాల్పడటం జిన్‌పింగ్ అనుసరిస్తున్న తొందరపాటు విధానాలని పలువురు పేర్కొంటున్నారు.

## సంపాదకీయం



# ఇక సూర్యయాన్ ..

**ఒక విజయం వేయి ఏనుగుల బలాన్ని ఇస్తుంది. ప్రపంచంలో అగ్రరాజ్యం సహా ఏ దేశమూ సాధించలేని విజయాన్ని సాధించిన భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ( ఇస్రో) మరిన్ని విజయాల కోసం జాంబవంతుని అంగతో ముందుకు సాగేందుకు ప్రణాళికలను రూపొం దిస్తోంది. చంద్రయాన్‌మిషన్-3 విజయవంతం కావ డంతో భారత్‌కి ఎనలేని కీర్తి వచ్చింది. అమెరికా వంటి అగ్రరాజ్యాలు సైతం చంద్రుని దక్షిణ ధ్రువంపై కాలూన లేకపోయాయి. అంతటి మహత్తర మైన ఘనత మన ఇస్రోకే దక్కింది. యూరప్ స్పేస్ ఏజెన్సీ సహా పలు అంత ర్జాతీయ సంస్థలు ఇస్రోని ప్రశంసించాయి. ఈ విజయ స్ఫూర్తితో ఆదిత్య మిషన్‌ని వచ్చే నెలలో ప్రారంభిం చ నున్నామని ఇస్రో చైర్మన్ సోమనాథ్ గురువారం వెల్లడించారు. 2025 నాటికి రోదసిలోకి మనిషిని పంపిం చే యత్నాలను ముమ్మరం చేయనున్నామని కూడా ప్రక టించారు.**

తరతరాలుగా మనకు ప్రత్యక్ష దైవాలు సూర్య చంద్రులు. వారి నుంచి పొందే కాంతి, వేడిమి, చల్లదనం మనిషి మనుగడకు ఆధారం అవుతోంది. అటువంటి ప్రత్యక్ష దైవాల వద్ద ఇంకా ఏమేమి శక్తులున్నాయో వాటిని పొందాలనే తహతహ మనుషుల్లో ఉండటం సహజం. సూర్యరశ్మి వల్ల మనం పొందుతున్న ప్రయోజ నాలను గురించి మాటల్లో వర్ణించలేం. సౌరశక్తి వల్ల మన ఇంధనం ఖర్చు చాలా వరకూ ఆదా అవుతోంది. సూర్య కిరణాల ప్రభావంతో ఇప్పటికే ఎన్నోరోగాలను నయం చేయగలుగుతున్నారు మన వైద్యులు. పూర్వ కాలం నుంచి సూర్యుణ్ణి మన పెద్దలు ఆరోగ్య ప్రదాతగా అభివర్ణిస్తూ వస్తున్నారు. సూర్యోదయానికి ముందే లేచి స్నానమాచరించి సూర్యునికి అర్ఘ్యం సమర్పిస్తే సంపూర్ణ ఆయురారోగ్య ఐశ్వర్యాలు ప్రాప్తిస్తాయని మన పెద్దలు పాటించి చూపిన సంప్రదాయం. అటువంటి సూర్య భగవానునిపై కూడా ప్రయోగాలు చేయాలన్న ఆకాంక్ష ఎప్పటి నుంచో ఉంది. చంద్రయాన్-3 విజయంతో లభించిన స్ఫూర్తితో ఆదిత్య మిషన్‌ను ప్రారంభించేందు కు ఇస్రో ఆలోచనలకు కార్యరూపం ఇవ్వనున్నది. అలాగే, రోదశిలోకి అమెరికా వ్యోమగాములను ఐదు న్నర దశాబ్దాల క్రితమే పంపింది. ఎప్పటికైనా మన దేశం కూడా మనుషులను పంపాలన్న ఆకాంక్షను నెరవేర్చు కునేందుకు ఇప్పుడు తగిన సమయం వచ్చింది. సాంకేతి క పరిజ్ఞానం లభించింది. కనుక దానిని సద్వినియోగం చేసుకునేందుకు ఇస్రో ప్రయత్నాలను ముమ్మరం చేస్తోం ది.. చంద్రయాన్-3 మిషన్ విజయవంతం కావడంతో మన సాంకేతిక సామర్థ్యం, వ్యోమనౌక నాణ్యత అంత ర్జాతీయ ప్రమాణాలను అందుకున్నాయి. మన శాస్త్రవేత్త లు డబ్బు,పేరు, ప్రతిష్టల కోసం కాకుండా దేశానికి మంచి పేరు తేవాలన్న ఆకాంక్షతోనే పగలు,రాత్రి తేడా లేకుండా కష్టించి పనిచేశారు. చేస్తున్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో నిపుణులు, శాస్త్రవేత్తల వేతనాలతో పోలిస్తే మన వారి వేతనాలు తక్కువే. అయినప్పటికీ, వారెప్పుడూ అలాంటి లెక్కలు వేసుకోలేదు. ఇతర దేశా ల్లో కన్నా 50 నుంచి 60 శాతం తక్కువ ఖర్చుతోనే ఇస్రో రాకెట్లను ప్రయోగిస్తోంది. విజయవంతంగా ప్రయోగిం చబడిన చంద్రయాన్-3 మిషన్‌కి అయి ఖర్చు 615 కోట్ల రూపాయిలు మాత్రమే. ఇది హాలీవుడ్ చిత్రాల బడ్జెట్ కన్నా బాగా తక్కువ. అంతేకాదు, ప్రభుత్వం తమపై ఎన్నో ఆశలు పెట్టుకున్నందుకు వాటిని ఈడేర్చాలన్న ఆకాంక్ష, అకుంటిత దీక్ష వారిలో ఉంది. 30 ఏళ్ళ క్రితం పీఎస్ఎల్‌వికి వినియోగించిన ఇంజన్‌నే ఇప్పుడు కూడా జీఎస్ఎల్‌వీలో వాడుతున్నారని ఇస్రో మాజీ చైర్మన్ మాధవన్‌నాయర్ వెల్లడించారు. అంటే ప్రభుత్వంపై భారం పడకుండా ఇస్రో శాస్త్రవేత్తలు ఎంత పొదుపుగా ఈ ప్రయోగాలను నిర్వహిస్తున్నారో స్పష్టం అవుతుంది. ఇస్రో ప్రయోగాలకు అయ్యే ఖర్చుపై గతంలో చైర్మన్‌గా వ్యవహరించిన యూఆర్ రావు కూడా వేరే సందర్భంలో పండుగలకూ, ఉత్సవాలకూ వేల కోట్లు ఖర్చు చేసే మన వాళ్ళు భారత్ కీర్తి చంద్రికలను నలుదిశలా వ్యాపింపజేసే ఇలాంటి ప్రయోగాలకు ఖర్చు చేయాల్సి వస్తే వెనకాడు తారని వ్యాఖ్యానించారు. రోదసి కార్యక్రమాలకు ఈ మధ్యనే మన దేశం ఎక్కువ ఖర్చు చేస్తోంది.

ప్రధాన మంత్రి నరేంద్రమోడీ స్టార్టప్‌లకు, అంతరిక్ష విజ్ఞాన పరిశోధనలకూ ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు. అంతె ?కాకుండా ఇస్రో శాస్త్రజ్ఞులు బేషజాలకూ, బడాయిలకూ పోకుండా అతి సాధారణ జీవితాన్ని గడుపుతారంటూ మాధవన్ నాయర్ ఒక వార్తా సంస్థకు ఇచ్చిన ఇంట ర్వ్యూలో చెప్పిన మాటల్లో అతిశయోక్తి లేదు. ప్రైవేటు సంస్థల ద్వారా వాహక నౌకలు, క్రయోజ నిక్ ఇంజన్ల తయారీని ఇస్రో ప్రోత్సహిస్తోంది. అంతరిక్ష విజ్ఞానంలో కొత్త శకానికి నాంది పలుకుతోంది. అంతరిక్ష రంగంలో మనదేశం ఇప్పటికే అగ్రదేశాలతో సమానంగా ప్రయో గాలను విజయవంతం చేస్తోంది. చంద్రయాన్-3 తో ఇస్రో ఘనకీర్తిని సాధించి పెట్టడంతో వాణిజ్యపరంగా మన దేశం నుంచి ఉపగ్రహాలను ప్రయోగించేందుకు ముందుకు వస్తున్నాయి.




## ఈ చిన్న ట్రిక్స్ సహాయంతో డీప్ ఫేక్స్‌ను ఈజీగా గుర్తించవచ్చు

సమాచార ప్రవంతిగా, కాలక్షేపానికి వేదికగా, సృజనాత్మకతకు భూమికగా వెలుగొందుతున్న సామాజిక మాధ్యమాల్లో పొంచి ఉన్న ప్రమాదాలెన్నో! హ్యాకింగ్, ట్రోలింగ్, ఇన్‌ఫ్లూయెన్స్ ఇలా రకరకాల జాడ్యాలు సోషల్ మీడియాను పట్టిపీడిస్తున్నాయి. డీప్‌ఫేక్స్ కూడా ఈ కోవకే చెందుతుంది. కృత్రిమ మేధను ఉపయోగించి నమ్మేలా చేస్తారు. అందినంత దోచుకొని నట్టేట ముంచుతారు. కొన్నిసార్లు మన అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకొని ఆన్‌లైన్‌లో అభాసుపాలు చేసే ప్రమాదమూ ఉంది. డీప్‌ఫేక్స్ ఎలా టార్గెట్ చేస్తాయి? వాటిని ఎలా ఎదుర్కోవాలో తెలుసుకుందాం.. ఆఫీస్ పనిలో బిజీగా ఉన్నాడు తనీశ్. అమెరికాలో ఉన్న బాస్ ఏదో అర్జెంట్ అసైన్‌మెంట్ ఇచ్చాడు. గంటలోగా అది పూర్తి చేయాలి. ట్రబుల్‌షూట్ చేస్తున్నాడు. ఇంతలో బాస్ నుంచి మెయిల్! కంగారుగానే ఓపెన్ చేశాడు. 'మై కార్డ్స్ బ్లాక్డ్.. నీడ్ 2 లాక్స్ మనీ ఎమెర్జెన్సీ. ట్రాన్స్‌ఫర్ టు దిస్ నంబర్' అని సందేశం. చూస్తే బాస్ మెయిల్ ఐడీతోనే వచ్చింది. పైగా కంపెనీ అఫీషియల్ డొమైనే ఉంది! అమెరికాలో బాస్ ఎంత అవసరంలో ఉన్నాడో అని.. మెయిల్‌లో సూచించిన నంబర్‌కు డబ్బులు పంపాడు తనీశ్. కాసేపటికి బాస్ ఇచ్చిన టాస్క్ కూడా పూర్తిచేశాడు. 'గుడ్ జాబ్' అని బాస్ నుంచి సందేశం. పొంగిపోయాడు తనీశ్. వారం గడిచింది. అమెరికా నుంచి బాస్ వచ్చాడు. టూర్ సక్సెస్ అయిందని ఆఫీస్ స్టాఫ్‌కు పార్టీ ఇచ్చాడు. తనీశ్ పనితనాన్ని మెచ్చుకున్నాడు. మంచి అప్రైజల్ కూడా ఇచ్చాడు. 'అన్నీ బాగానే ఉన్నాయి కానీ, ఆ రెండు లక్షల ముచ్చట ఎత్తడేంటి?' అని లోలోపల సతమతమవుతున్నాడు తనీశ్. ఒక వారం గడిచాక.. పర్సనల్‌గా వెళ్లి 'సర్, యూఎస్ టూర్‌లో ఇబ్బందిపడ్డట్టున్నరు. మీరు అడిగిన సమయానికి నా దగ్గర డబ్బు ఉండటం, మీకు పంపడం సంతోషంగా ఉంది' అన్నాడు. బాస్ ముఖం వివర్ణమైంది. 'ఏ డబ్బులు' అన్నాడు బాస్. తనీశ్ షాక్ అయ్యాడు. అంతలోనే తేరుకొని 'అదేసార్, మీరు మెయిల్ పంపారు కదా! క్రెడిట్ కార్డ్స్ నాట్ వర్కింగ్.. రెండు లక్షలు పంపమ'ని మెయిల్ చేశారుగా. బాస్ ముఖం ఎర్రబడింది. 'నేను మెయిల్ చేయడమేంటి..? ఏం మాట్లాడుతున్నవ్' అని నిలదీసినంత పనిచేశాడు. మెయిల్ చూపించాడు తనీష్. అది పంపింది తను కాదని బాస్ తేల్చిచెప్పాడు. పోలీసులు ఆరాతీస్తే అది డీప్‌ఫేక్స్ మాయ అని తేలింది. లబోదిబోమనడం తనీశ్ వంతైంది.

### బుట్టలో పడొద్దు

ఒక్క తనీశ్ మాత్రమే కాదు.. ఇలాంటి డీప్‌ఫేక్స్ బాధితులు వేలల్లో ఉంటున్నారు. సోషల్ ఇంజినీరింగ్ నేరాల్లో దీని హవా నడుస్తున్నది. వాట్సాప్‌లో, ఫేస్ బుక్‌లో, ఇన్‌స్టాలో ఈ బెడద ఇటీవల పెరిగింది. ఫేస్‌బుక్ హ్యాక్ చేయడం, సదరు అకౌంట్‌లో ఉన్న ఫ్రెండ్స్‌కు డబ్బులు కావాలని సందేశాలు పంపి బురిడీ కొట్టిస్తున్నారు సైబర్ నేరగాళ్లు. సీఈవో పేరుతో కంపెనీ ఉద్యోగులకు, ప్రభుత్వ ఉన్నతాధికారుల పేరుతో రాజకీయ నాయకులు, కిందిస్థాయి ఉద్యోగుల దగ్గర దోచుకుంటున్నారు. అనుమానం రాకుండా అచ్చుగుద్దినట్టు వాళ్ల గళంతోనే వాయిస్ మెసేజ్‌లు కూడా పంపుతుండటం గమనార్హం. ఫేస్ మార్ఫింగ్‌తో అచ్చు వాళ్లలాగే కనిపిస్తూ కనికట్టు చేస్తున్నారు. పెద్దవారిగా పరిచయం చేసుకొని వ్యక్తిగత సమాచారాన్ని లూటీ చేసి, తర్వాత బ్లాక్‌మెయిల్‌కు పాల్పడుతున్నారు. కొన్ని సందర్భాల్లో తనకు కావాల్సినవాళ్ల పరిస్థితి దయనీయంగా ఉందని, ఆర్థికంగా చేయూత ఇవ్వాలంటూ కోరుతున్నారు. సంఘంలో పలుకుబడి ఉన్న వ్యక్తుల రూపంతో ఫేక్ వీడియో గానీ, ఆడియో గానీ రూపొందించి స్వార్థ ప్రయోజనాలకు వాడుతున్నారు. ఇవి నిజమని గుడ్డిగా నమ్మితే.. ఆర్థికంగా నష్టపోవాల్సి రావచ్చు. ఒక్కోసారి మానసికంగా కుంగిపోయే ప్రమాదమూ ఉంది.

## మలబద్ధకం సమస్యతో సతమతమవుతున్నారా..
# అయితే ఈ పండు మీకు చక్కటి పరిష్కారం..!



జీవితాంతం అనారోగ్య సమస్యలు లేకుండా ఎవ్వరూ ఉండరు. ప్రతి ఒక్కరూ తమ జీవితంలో ఏదో ఒక సమయంలో అనారోగ్య సమస్యల బారిన పడుతుంటారు. అయితే, అన్ని అనారోగ్య సమస్యలకు ఔషధాలు అక్కర్లేదు. కొన్ని సమస్యలకు చిన్నచిన్న చిట్కాలే చక్కటి పరిష్కారం చూపిస్తాయి. సమస్యను బట్టి వంటింటి పదార్థాలు, పండ్లు, కూరగాయలు పరిష్కారానికి తోడ్పడుతాయి. ఔషధం అక్కర్లేని అనారోగ్య సమస్యల్లో మలబద్ధకం కూడా ఒకటి. ఈ సమస్యకు అరటిపండు మంచి ఔషధంగా పనిచేస్తుంది. అరటిపండులో కార్బోహైడ్రేట్స్, ప్రొటీన్స్ పుష్కలంగా ఉంటాయి. ఈ పండు సులభంగా జీర్ణం కూడా అవుతుంది. అందుకే డాక్టర్లు రోజూ ఒక అరటిపండు తినాలని సూచిస్తుంటారు. ఈ పండుతో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం..

### ఇవీ ప్రయోజనాలు..

అరటిపండులో పొటాషియం ఎక్కువ మోతాదులో ఉంటుంది. కాబట్టి ఎముకలు, దంతాలకు చాలా మంచిది. శరీర కండరాలను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఈ పండులో ఉండే పోషకాలు ఆస్తమా, అధిక రక్తపోటు, క్యాన్సర్ నివారణలో కూడా తోడ్పడుతాయి. కిడ్నీల ఆరోగ్యానికి కూడా అరటిపండు దివ్యౌషధంగా పనిచేస్తుంది. వారానికి రెండు లేదా మూడు అరటిపండ్లు తినడంవల్ల కిడ్నీ సంబంధిత జబ్బుల బారినపడే ముప్పు నుంచి తప్పించుకోవచ్చు. అరటిపండులో పీచుపదార్థం ఎక్కువగా ఉంటుంది. అందుకే మలబద్ధకానికి ఇది మంచి మందు. ఈ పండులో కొవ్వులు తక్కువ మోతాదులో ఉంటాయి. కాబట్టి బరువు తగ్గాలనుకునే వారికి మంచిది. ఇందులో ఉండే పిండిపదార్థం కడుపు నిండిన భావన కలిగించి, ఆకలిని తగ్గిస్తుంది. అంతేగాక అరటి పండు పేగులను ఉత్తేజపరుస్తుంది. దీనివల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. అరటి పండులో ఉండే 'బాన్‌లెక్' అనే రసాయనానికి ఎయిడ్స్ వైరస్‌పై పోరాడే శక్తి ఉందని ఓ రిసెర్చ్‌లో తేలింది. ప్రస్తుతం ఈ వైరస్ నిరోధానికి వాడుతున్న 'టీ20, మారావిరాక్' మందులతో సమానంగా ఈ రసాయనం పనిచేస్తుంది. లెక్టిన్ రసాయనం వైరస్‌ను శరీరంలో ప్రవేశించకుండా అడ్డుకుని ఇన్‌ఫెక్షన్‌ను నిరోధిస్తుంది. అదేవిధంగా అరటి పండులో ఉండే ట్రిప్టోపాన్ అనే అమైనో యాసిడ్ శరీరంలో ప్రవేశించగానే సెరటోనిన్‌గా మారుతుంది. తద్వారా ఒత్తిడి తగ్గుతుంది. మానసిక ప్రశాంతతను కలుగజేస్తుంది. రాత్రిపూట పాలతో కలిపి అరటిపండు తీసుకుంటే నిద్ర బాగా పడుతుంది.

## నిమ్మకాయతో ఆరోగ్యానికి ఆరోగ్యం,
# అందానికి అందం.. ఎలాగో తెలుసా..?

నిమ్మకాయ.. ఇది సిట్రస్ జాతికి చెందిన ఒక రకం కాయ..! ఈ నిమ్మకాయ ఆరోగ్యానికి ఔషధంగా, అందాన్ని ఇనుమడింపజేసే ఆయుధంగా పనిచేస్తుంది. అంతేగాక నిమ్మకాయతో ఇంకా ఎన్నో రకాల ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. ఎండా కాలంలో ఒంట్లో వేడిని తగ్గించడానికి, అలసిపోయిన దేహానికి తక్షణమే హుషారు తెప్పించడానికి నిమ్మ తోడ్పడుతుంది. రుచికరమైన పులిహోర చేసుకోవడానికి, కమ్మటి తొక్కు పెట్టుకోవడానికి కూడా నిమ్మకాయలు ఉపయోగపడుతాయి. ఇలా చెప్పుకుంటూపోతే నిమ్మతో లెక్కలేనన్ని ప్రయోజనాలున్నాయి. మరి అవేంటో చూద్దామా..!



### నిమ్మకాయతో లాభాలు..

నిమ్మకాయలు సీజనల్ రోగాలు ధరిచేరకుండా శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచుతాయి. తరచూ నిమ్మరసం (Lemon juice) తాగడం ద్వారా ఇమ్యూనిటీ పవర్‌ను పెంచుకోవచ్చు. నిమ్మరసం యాంటీసెప్టిక్‌గా పనిచేస్తుంది. నిమ్మలో కావాల్సినంత సి విటమిన్ లభిస్తుంది. తరచూ నిమ్మరసం తీసుకునే వారిలో వయసు పెరుగుతున్నా చర్మం అంత త్వరగా ముడుతలు పడదు. దీంతో వృద్ధాప్య చాయలు త్వరగా దరిచేరవు. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం కొంచెం గోరువెచ్చని నీళ్లలో నిమ్మరసం కలుపుకుని తాగితే మానసిక ఒత్తిడి తగ్గి, నూతన ఉత్సాహం వస్తుంది. పంటినొప్పిని తగ్గించడంలో కూడా నిమ్మరసం తోడ్పడుతుంది. నిమ్మలోని సిట్రిక్ యాసిడ్ పంటిలోని కణజాలాన్ని మొద్దుబారేలా చేస్తుంది. అదేవిధంగా చిగుళ్లలోంచి రక్తం వచ్చేవారు తరచూ నిమ్మరసం తీసుకోవడంవల్ల ప్రయోజనం ఉంటుంది. కాలేయంలో పేరుకున్న విష పదార్థాలను తొలగించి, శుద్ధి చేయడంలో కూడా నిమ్మరసం మంచి ఉపకారిగా పనిచేస్తుంది. వేసవిలో నిమ్మరసం తాగితే అలసట నుంచి త్వరగా ఉపశమనం లభిస్తుంది. స్థూలకాయం ఉన్నవారు ప్రతిరోజు ఉదయం గోరువెచ్చని నీళ్లలో నిమ్మరసం కలుపుకుని తాగితే ప్రయోజనం ఉంటుంది. అంతేగాక నిమ్మలోని సిట్రిక్ యాసిడ్ కిడ్నీల్లో ఏర్పడే రాళ్లను కరిగించడంలో తోడ్పడుతుంది.

# వైట్ షుగర్ కంటే బ్రౌన్ షుగర్ బెటర్.. ఎందుకో తెలుసా..?

బీపీ, షుగర్, థైరాయిడ్, గ్యాస్ ట్రబుల్, ఆస్తమా లాంటి అనారోగ్యాల బారిన పడకుండా ఉండాలన్నా, ఇప్పటికే అలాంటి అనారోగ్యాలు ఉన్నవాళ్లు వాటిని అదుపులో పెట్టుకోవాలన్నా బ్రౌన్ కలర్ రైస్, బ్రౌన్ కలర్ బ్రెడ్ లాంటివి ఎక్కువగా తీసుకోవాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. తాజాగా బ్రౌన్ కలర్ షుగర్ (%దీతీశీషఅ జశీశ్రీశీబతీ ాబస్త్రుతీ%)ను కూడా వైద్య నిపుణులు రిఫర్ చేస్తున్నారు. బ్రౌన్ రంగు చక్కెరతో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని చెబుతున్నారు. మరి బ్రౌన్ కలర్ షుగర్‌లో ఉన్న గొప్పతనం ఏమిటో..? బ్రౌన్ షుగర్‌ను వినియోగించడంవల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం..!



### బ్రౌన్ షుగర్‌ను ఎలా సేకరిస్తారు..?

వైట్ షుగర్ కంటే బ్రౌన్ రంగు షుగర్ (%దీతీశీషఅ ంబస్త్రుతీ)%?లో పోషకాలు ఎక్కువగా ఉంటాయి. అంతేగాక వైట్ షుగర్ ఎక్కువగా తీసుకోవడంవల్ల కేలరీలు పెరుగుతాయి. దానివల్ల బరువు కూడా పెరిగే ప్రమాదం ఉంది. కానీ, బ్రౌన్ షుగర్‌ను చెరుకు నుంచి కాకుండా నేరుగా బెల్లం నుంచి సేకరిస్తారు. అందుకే ఇది ఆరోగ్యానికి చాలా మంచిది. బ్రౌన్ షుగర్‌లో పొటాషియం, జింక్, రాగి, భాస్వరం, విటమిన్ బి-6 వంటి పోషకాలు ఉంటాయి. ఈ పోషకాలు ఆరోగ్యానికి మంచివి.

### బ్రౌన్ షుగర్‌తో ప్రయోజనాలు..

బ్రౌన్ షుగర్ తీసుకోవడంవల్ల జీర్ణ సమస్యలు తొలగిపోతాయి. దాంతో మలబద్ధకం సమస్య కూడా తీరుతుంది. ఒక గ్లాసు గోరువెచ్చని నీటిలో అల్లం ముక్క, ఒక టీస్పూన్ బ్రౌన్ షుగర్ కలిపి తీసుకోవాలి. అదేవిధంగా కాళ్లు, చేతుల్లో తిమ్మిర్లను తగ్గించడానికి బ్రౌన్ షుగర్ సహాయపడుతుంది. ఇందులో పొటాషియం పుష్కలంగా ఉంటుంది కాబట్టి తిమ్మిర్లతోపాటు నొప్పిని తగ్గిస్తుంది. బ్రౌన్ షుగర్‌లో కేలరీలు తక్కువగా ఉండటంవల్ల బరువు తగ్గడానికి కూడా తోడ్పడుతుంది. అలాగే జీవక్రియలను మెరుగుపరుస్తుంది.అదేవిధంగా బ్రౌన్ షుగర్‌లో విటమిన్ బి6, నియాసిన్, పాంతోతెనిక్ ఆమ్లం, ఇతర ఖనిజాలు కూడా పుష్కలంగా ఉంటాయి. ఇవి చర్మం కోసం యాంటీ ఏజింగ్ కాంపోనెంట్?గా పనిచేస్తాయి. అలాగే చర్మంపై మృత కణాలను తొలగించే స్క్రబ్?గా పనిచేస్తాయి. బ్రౌన్ షుగర్ యాంటీ అలర్జీ లక్షణాలను కూడా కలిగి ఉంటుంది. అందుకే ఇది ఉబ్బసం రోగులకు చికిత్సలో సాయపడుతుంది.బ్రౌన్ షుగర్ బ్యాక్టీరియా, ఇన్‌ఫెక్షన్‌లతో పోరాడటానికి తోడ్పడే యాంటీ ఇన్‌ఫ్లామేటరీ, యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలను కలిగి ఉంటుంది.

# ఆరుతడి.. సిరుల దిగుబడి



ధర్పల్లి, ఏప్రిల్ 4 : యాసంగిలో ఆరుతడి పంటలు పండించిన రైతులకు సిరుల వర్షం కురుస్తున్నది. అన్నదాతలు తక్కువ సమయంలోనే ఎక్కువ లాభాలను ఆర్జిస్తున్నారు. వర్షాలు సమృద్ధిగా కురవడం.. చెరువులు, కుంటలు, కాలువల్లో పుష్కలంగా నీరుండడంతో యాసంగిలో నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా గత సీజన్ కన్నా 43 వేల ఎకరాల్లో పంటలు అధికంగా సాగయ్యాయి. ఇందులో ఆరుతడి పంటలైన మక్కజొన జొన్న, శనగ పంటల సాగు విస్తీర్ణం గత ఏడాదితో పోలిస్తే భారీగానే పెరిగింది. ప్రభుత్వం రైతులను ప్రతి వానకాలం, యాసంగి సీజన్లలో మొత్తానికి మొత్తం వరి పంటనే వేయకుండా ఇతరత్రా వాణిజ్య, ఆరుతడి పంటలు వేసుకోవాలని వ్యవసాయాధికారుల ద్వారా అవగాహన కల్పిస్తున్నది. అయితే కొంతమంది రైతులు వ్యవసాయాధికారుల సూచనలను పట్టించుకోకపోగా కొందరు రైతులు మాత్రం ఇతర పంటలు వేసి లాభాలను ఆర్జించారు. దీంట్లో భాగంగానే ఈ సంవత్సరం యాసంగి పంటలో జొన్న, మక్కజొన్న వేసిన రైతులు వరి పంటకు మించి లాభాలు రావడంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

ధర్పల్లి మండలంలోని మైలారం, సల్లగరిగె గ్రామాల్లోని రైతులు సుమారు 200 ఎకరాల మేర జొన్న పంట వేశారు. రైతులు ప్రధానంగా జొన్న విత్తనాలు అందించిన కంపెనీతోనే బైబ్యాక్ ఒప్పందం చేసుకున్నారు. దిగుబడి సైతం ఎకరాకు సుమారు 30 క్వింటాళ్లకు రావడంతో అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మద్దతు ధర సైతం క్వింటా లుకు రూ.5వేలకు పైనే మద్దతు ధర చెల్లించి విత్తన కంపెనీలు కొనుగోలు చేస్తున్నాయి. ఈ లెక్కన వరి పంటతో పోలిస్తే ఎంతో మేలని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### మక్కజొన్నకు రూ.2,200 మద్దతు ధర

ఈ యాసంగి పంటలో వరికి బదులు మక్కజొన్న పంటలు వేసిన రైతులు సైతం అధిక లాభాలను ఆర్జించారు. మండలంలో సుమారు 350 ఎకరాల మేర మక్కజొన్న పంటను వేయగా ప్రభుత్వం ప్రకటించిన రూ.1960ల మద్దతు ధర కన్నా ఎక్కువగానే వెచ్చించి ప్రైవేట్ వ్యాపారులు కొనుగోలు చేశారు. ఎకరానికి 35 నుంచి 40 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. మక్కజొన్నకు మొదట రూ.2,100 నుంచి రూ.2,200 వరకు కూడా క్వింటాలుకు మద్దతు ధరను చెల్లించి వ్యాపారులు కొనుగోలు చేశారు. దీంతో వరికి బదులు మక్కజొన్న పంట వేసినందుకు దిగుబడి బాగా వచ్చి మద్దతు ధర సైతం బాగా రావడంతో ఖర్చులు పోను నాలుగు రాళ్లు మిగిలాయని రైతులు ఆనందం వ్యక్తం చేశారు.

### ఆదర్శంగా నిలుస్తున్న ధర్పల్లి రైతులు

ప్రభుత్వ సూచనలను పాటిస్తూ ఈ యాసంగిలో ధర్పల్లి మండలంలో 350 ఎకరాల్లో మక్కజొన్న, 200 ఎకరాల్లో జొన్న పంటను రైతులు సాగు చేశారు. అయితే పంట దిగుబడి సైతం బాగా వచ్చి పంటకు ఆశించిన దాని కన్నా ఎక్కువగానే మార్కెట్‌లో మద్దతు ధర లభించడంతో రైతులకు అధిక లాభాలు వచ్చి ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మొత్తంగా రైతులు వరి పంటపైనే ఆధారపడకుండా ఆరుతడి, వాణిజ్య పంటలు వేసి అధిక లాభాలు గడించవచ్చని మక్కజొన్న, జొన్న వేసిన రైతులు నిరూపించారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038